
కరీంనగర్ వార్త
శనివారం 28, జనవరి 2023 16 పేజీలు

## పారదర్శకంగా టీచర్ల బదిలీ, పదోన్నతులను చేపట్టాలి



రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి

9లో...



ఇప్పటికే పెరిగిన విద్యుత్ ఛార్జీలు పేదోడిని ఇబ్బందులకు గురి చేస్తుంటే దానికి తోడు ఏసీడీ పేరిట విద్యుత్ శాఖ అదనపు భారం మోపుతుండడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సాధారణంగా వినియోగించిన బిల్లు కంటే అదనపు ఛార్జీలే ఎక్కువగా ఉంటున్నాయి. దీనికి తోడు ఏసీడీ ఛార్జీలు వేలల్లో రావడంతో వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారు. ఇదేమిటని అడిగితే.. ఏసీడీ బిల్లు కట్టాల్సిందేనని లేదంటే కరెంటు కట్ చేస్తామని విద్యుత్ సిబ్బంది బెదిరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2 లో..

# విద్యుత్ బిల్లుల.. భారం

ఏసీడీ పేరిట
ట్రాన్స్‌కో వసూళ్లు
రెండు నెలల అడ్వాన్స్
పేరుతో బాదుడు
అడ్డగోలు ఛార్జీలతో
లబోదిబోమంటున్న
వినియోగదారులు



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** కొందరికి ఉచితంగా ఇచ్చిగృహవినియోగదారులకు వేలాదిరూపాయల బిల్లులు వేసి ఆ డబ్బులను ఇలా వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా ఇష్టారాజ్యంగా బిల్లులు వేస్తే పేదోడి ఇంట్లో మళ్లీ బుడ్డిదీపం గతి పట్టించేలా రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందని ప్రజలు మండి పడుతున్నారు... వేయడం వల్ల సాధారణ ప్రజలు ఆందోళనకు



16 లో..

## సమిష్టిగా పనిచేసి చక్కని ఫలితాలను అందిద్దాం

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** మనమందరం ఒక జట్టుగా పనిచేసి రాజనన సిరిసిల్ల జిల్లాకు చక్కని ఫలితాలను అందిద్దామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహించే వివిధ పోలీసు విభాగాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## రామగుండంలో వేడెక్కుతున్న రాజకీయాలు



టార్గెట్
బిఆర్ఎస్
పావులు
కదుపుతున్న
విపక్షాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో టిఆర్ఎస్ - బిఆర్ఎస్ పార్టీ టార్గెట్‌గా రాజకీయాలు నడుస్తున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రామగుండం నియోజకవర్గం చైతన్యవంతమైనదిగా చెప్పవచ్చు. రామగుండం నియోజకవర్గంలో దాదాపుగా 2,04,801 ఓటర్లు ఉన్నారు. చిన్న పరిమితంగా ఉన్న నియోజకవర్గంలో దాదాపు ఒక లక్ష యాభై వేల మంది ఓటర్లు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోనే ఉండటం గమనార్హం.

2 లో..

# రామగుండంలో వేడెక్కుతున్న రాజకీయాలు

మొదటి పేజీ తరువాయి...






ఇక ఈ రామగుండంలో అధికార పార్టీకి చెందిన అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ప్రత్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, భాజాపా పార్టీ అభ్యర్థిగా సోమారపు సత్యనారాయణ పోటీలో ఉండే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇందులో ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను టార్గెట్ చేస్తూ సోమారపు సత్యనారాయణ, రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆరోపణ అస్త్రాలను ఒకరిపై ఒకరు వదులుతున్నారు. ఇందులో చందర్‌పై ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల కుంభ కోణం, బాధితులకు డబ్బుల చెల్లింపులు ప్రధాన అస్త్రంగా వదులుతున్నారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేరుతో పెద్ద ఎత్తున మాఫియా జరిగింది. ఈ ఉద్యోగాల మాఫియా వసూలు చేసిన కోట్లాది రూపాయలు నిరుద్యోగులకు వాపస్ చెల్లించాలని ఈ ఇద్దరు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గత రెండు, మూడు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామగుండం నియోజక వర్గం నుంచి పార్టీ అభ్యర్థిగా పోటీ పడే రాజ్‌ఠాకూర్ మకా న్‌సింగ్ ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారం లోపలికి వెళ్లి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తెలుసుకొని, అలాగే యాజమాన్యం పక్షాన అధికారులను కలవాలనే ఉద్దేశ్యంతో కర్మాగారంకు పోతుంటే పోలీసులు తనను పోకుండా అడ్డుకున్న సందర్భంగా రాజ్‌ఠాకూర్ ఇదంతా ఎమ్మెల్యే చందర్ కావాలని తనను అడ్డుకున్నారని ఆరోపించారు. ఇంకా ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ పెద్ద ఎత్తున మండిపడ్డారు. బాధిత కార్మికుల పక్షాన రావడాన్ని ఎమ్మెల్యే అడ్డుకున్నారని తీవ్రంగా ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికుల నియామకం కోసం వందలాది మంది వద్ద లక్షలాది రూపాయల చొప్పున అక్రమంగా వసూలు చేశారని ఆయన వ్యంగ్యంగా ఘాటుగా ఆరోపించారు. ఇక అంతకు ముందు రోజు మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన సందర్భంగా కూడా ఎమ్మెల్యే చందర్‌పై టార్గెట్‌గా మాట్లాడారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బులు వెంటనే తిరిగి వాపస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయం ప్రజలలో తీవ్రంగా చర్చ జరుగుతుందని హెచ్చరించారు. ఇదంతా జరుగుతున్న నేపథ్యంలో అంత కూడా రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇద్దరు ప్రముఖ నాయకులు ఆచి తూచి సమయ స్ఫూర్తితోనే మాట్లాడుతున్నారని ఇక్కడ రాజకీయ వర్గాలు, పరిశీలకులు భావిస్తున్నారు. ఒక వైపు ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన అఖిల పక్షం కమిటీ చేసిన ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. బాధితుల నుంచి వసూలు చేసిన లక్షల రూపాయలలో 40 నుంచి 55శాతం వరకు తగ్గించి చెల్లింపులు చేసేందుకు చేసిన ప్రతిపాదనలు ప్రజలలో ఆమోదం పొందలేకపోతున్నాయి.

# విద్యుత్ బిల్లుల భారం

(మొదటి పేజీ తరువాయి..)

గురవుతున్నారు. నెలనెల రీడింగ్ తీసుకోవాల్సిన సిబ్బంది నెల దాటిన తరువాత రీడింగ్ తీయడంతో వినియోగదారుడిపై అదనపు చార్జీలు పడుతున్నాయి.ఇదిలా ఉండగా ప్రతినెల వచ్చే బిల్లుతో సంస్థ ఏసీడీ పేరుతో అదనపు బిల్లులు బాదుతున్నారు. ఏసీడీ అంటే ఏమిటి ఇది ఎందుకు వేశారో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. విద్యుత్ వినియోగ దారులకు ఆ శాఖ విధించే అదనపు చార్జీలతో సతమతం అవుతున్నారు.ఏసీడీ పేరుతో అదనపు బిల్లులు వసూలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అడ్డగోలు కరెంటు బిల్లులతో షాక్‌కు గురవుతున్నారు.జనవరిలో జారీ చేసిన బిల్లులు ఏసీడీ డ్యూ పేరుతో రూ.వేలలో బిల్లులు ఇప్పటికే ఫిక్స్‌డ్ చార్జీలు,కస్టమ్ చార్జీ,ఈడీ అదనపు చార్జీల పేరుతో బిల్లులు ఎడా పెడా బాదుతున్నారు.ఒక్కొక్క బిల్లుపై రూ.100 నుంచి రూ.150 వరకు అదనపు చార్జీలు వేస్తున్నారు.విద్యుత్ బిల్లులో ఏసీడీ అదనపు చార్జీలు వేస్తుండడంతో మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ లైన్‌మెన్‌లను,బిల్లింగ్ ఆపరేటర్లను స్థానిక ప్రజలు నిలదీస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

## డైరీ ఆవిష్కరణ



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం సిరిసిల్ల పట్టణంలోని డిస్ట్రిక్ ట్రెజరీ కార్యాలయంలో జరిగింది. ఈ డైరీ ఆవిష్కరణకు టాప్రా రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ సెక్రటరీ తూపు రాణి సీతారాం, రాష్ట్ర కార్యదర్శి గద్దం అశోక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా టాప్రా సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మధుకర్‌రావు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దీకొండ రాజన్న, దేవయ్య, కాశీనాథ్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు వినతిపత్రాన్ని అందజేసిన బిజెపి నాయకులు



**వేములవాడ, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ తీరును నిరసిస్తూ వేములవాడ పట్టణంలో బిజెపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్న వారిని అవమానపరుస్తూ 74వ గణతంత్ర వేడుకలు అధికారికంగా జరపకుండా ఒక నియంత పాలన చేస్తూ తమ బిఆర్ఎస్ నాయకులతో రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్న గవర్నర్‌ను నీచపు భాషతో మాట్లాడిస్తూ నియంత పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నారం శ్రీనివాస్, రామతీర్థపు హరీష్, సుదర్శన్ యాదవ్, పిన్నింటి హన్మాండ్లు, వివేక్‌రెడ్డి, గుడిసె మనోజ్, నామాల శేఖర్, సగ్గు రాహుల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్నేనికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శ



**ఐనవోలు,జనవరి26,ప్రభాతవార్త**

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,వరంగల్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకన్న డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావును పరామర్శించారు. ఇటీవల శ్రీమల్లికార్జునస్వామి జాతరలో ప్రమాదవశాత్తు డిసిసిబి చైర్మన్‌కి కుడి కాలికి గాయమై విశ్రాంతి తీసుకుంటున్న విషయం విధితమే. కాగా శుక్రవారం ఐనవోలులోని మార్నేని నివాసానికి వారు చేరుకొని ఆయనను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, నందనం సొసైటీ డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్, నాయకులు తదితరులు ఉన్నారు.

## నాగుర్ల పరామర్శ

**నడికూడ,ప్రభాతవార్త:**



నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బండి ప్రవీణ్ కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు.నాగుర్ల వెంట పరామర్శించిన వారిలో బీసి నాయకుడు వరికెల కిషన్‌రావు,నాగుర్ల యువసేనా నాయకులు లోకటి నగేష్,గ్రామంలోని పలువురు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడమే లక్ష్యం : గుమ్మడి

### యువత రాజకీయాల్లో ముందుండాలి



**మంగపేట జనవరి27, ప్రభాతవార్త:**

ప్రస్తుత రాజకీయాల్లో యువత కీలకమని యువకులు రాజకీయాల్లో రాణించాలని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి యువకుడు కష్టపడి పని చేయాలని భారతదేశానికి ఏపార్టీ చేయని సేవ కాంగ్రెస్ పార్టీ చేసిందని దేశం కోసం ఎన్నో ప్రాణత్యాగాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎన్ఎస్‌యుఐ ములుగు జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య అన్నారు. శుక్రవార ం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశానికి సోమయ్య హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ములుగు నియోజక వర్గం నుండి ఎమ్మెల్యే సీతక్కను భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కష్టపడి పని చేయాలని సోమయ్య పిలుపు నిచ్చారు. నిత్యం ప్రజలకు సేవ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తున్న సీతక్కకు ఎవరు పోటీలో ఉన్నా ఓటమి ఖాయమన్నారు. రాబోయే రోజుల్లో హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువకులు తరలిరావాలని అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల యూత్‌ను ఏకం చేసి కలిసికట్టుగా పని చేయాలన్నారు.పెళ్ళికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు. మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్‌టియూసీ అధ్యక్షులు బండారి వెంకటేశ్వర్లు కుమారుడు కౌశిక్ రిసెప్షన్ వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇస్సార్‌ఖాన్, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు వేమా రవి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మద్దిపాటి శేషు, బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, చౌళం వెంకటేశ్వర్లు, సుదీర్, మాటూరి బాలు, కురస ం రమేష్, బాడిష ఆదినారాయణ, భానుచందర్ తదితరులు హాజరైనారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వినతి

**ఏటూర్‌నాగారం, జనవరి 27, ప్రభాతవార్త:**

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏటూర్‌నాగారం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా చేయడం జరిగింది. ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరైన సీఐటియూ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, గ్రాట్యూటి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ రద్దు చేసి పోషన్ ట్రాకర్ యాప్ మాత్రమే ఉంచాలని డిమాండ్ చేశారు.2017 నుంచి పెండింగ్‌లో వున్న టీఏ, డీఏలు వెంటనే ఇవ్వాలన్నారు. ఆన్‌లైన్‌లో రాత పూర్వక రిపోర్ట్ రాత పూర్వకరంగా రిపోర్ట్‌లో ఏదో ఒకటి మాత్రమే చెప్పాలని అన్నారు. మినీ సెంటర్స్‌ను జనాభా ప్రాతిపదికతో సంబంధం లేకుండా ప్రతి మినీ కేంద్రాన్ని మెయిన్ సెంటర్‌గా చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న గ్యాస్ బిల్లులు, ఇంటి అద్దెలు, ఆరోగ్య లక్ష్మీ, బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల స్టాక్ ఒకేసారి వేయాలని, నాణ్యమైన కోడిగుడ్లు, ఇవ్వాలన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత గ్రామ కార్యదర్శికి సన్మానం

**నడికూడ,ప్రభాతవార్త:**

గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా మండలంలోని చర్లపల్లి గ్రామ కార్యదర్శి శ్వేత అవార్డు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వాడా తిరుపతిరెడ్డి,గ్రామ సిబ్బంది ఆమెను శుక్రవారం సన్మానించారు.గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గం,గ్రామ ప్రజల ఆశీర్వాదంతో మరియు గ్రామ సిబ్బంది సహకారంతో ఈ అవార్డు రావడం జరిగిందని వారికి ధన్యవాదాలు తెలియజేసింది.గ్రామాల అభివృద్దికి ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను అమలుచేయడం పారిశుధ్య నిర్వహణలో మండలంలోనే చర్లపల్లి గ్రామం ఆదర్శమని ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శికి ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామ ప్రజలు కూడా ఆమెకు అభినందనలు తెలియజేశారు.

# కొండగట్టు వద్ద కారు బైక్ ఢీకొని ఇద్దరు వ్యక్తుల దుర్మరణం

**మల్యాల, ప్రభాత వార్త:**

కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని కొండగట్టు వద్ద గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. మల్యాల ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల మేరకు జగిత్యాల నుండి మోటర్ బైక్ పై మానకొండూరు కు చెందిన మహ్మద్ అబ్దుల్ హమీద్ ఖాన్ అనే ఇద్దరు వ్యక్తులు జగిత్యాల నుండి కరీంనగర్‌కు బయలుదేరగా గురువారం రాత్రి 11.50 ప్రాంతంలో కొండగట్టు సమీపంలో ఎదురుగా అతివేగంతో షిఫ్ట్ కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో హమీద్ ఖాన్‌కు తలకు,




కాళ్లకు తీవ్రంగా గాయాలయ్యాయి. దీంతో అతనిని జగిత్యాల ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించిందని అక్కడ వైద్యులు తెలపగా కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. కాగా అబ్దుల్ లతీఫ్ పరిస్థితి కూడా విషమించినందున కరీంనగర్ నుండి నిమ్స్ కు తరలించారు. అక్కడ వైద్యులు హమీద్ అప్పటికే చనిపోయాడని నిర్ధారించినట్లు వివరించారు. ఈ మేరకు శుక్రవారం మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి విలేకరులకు తెలిపారు.

## టీబీజీకెఎస్ ఆవిర్భా దినోత్సవ వేడుకలు

**రామగిరి, జనవరి27, ప్రభాతవార్త**



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ దినం వేడుకలను ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వేళ్లితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని సెంటీనరీకాలనీలో గల టీబీజీకెఎస్ కార్యలయంతో పాటు ఆయా గనులపై ముందుగా టీబీజీకెఎస్ జెండాలు ఎగురవేశారు. అనంతరం కార్మికులకు స్వీట్లను పంపిణీచేసి సంబురాలను నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో టీబీజీకెఎస్ నాయకులు వేముల రవిశంకర్, వేగొలపు మల్లయ్యా, గండి శ్రీనివాస్, కొట్టే బీమయ్యా, దాసరి మల్లేష్, దుగ్యల నరేష్, గట్టు శ్రీనివాస్, క్రాంతి కుమార్, గోపి చందర్, తదితరులు కార్మికులున్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంంలో జర్నలిస్టుల ప్రత్యేక పూజలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పలువురు జర్నలిస్టు నాయకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అద్యక్షులు నగునూరి శేఖర్ ఉపాధ్యాక్షులు కరీంనగర్ జిల్లా శాఖ అద్యక్షులు తాడూరి కర్ణాకర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు జానంపేట మారుతి స్వామి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఊరడి రవీందర్, జమ్మికుంట ప్రెస్‌క్లబ్ అద్యక్షులు నర్సాని శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు అనుమాస రాజేందర్, రంగారావు సురేందర్ రెడ్డి, తదితరులు జ్ఞాన సరస్వతి, లక్ష్మిదేవి, లలితాదేవి, వినాయకుడు, పంచముఖ ఆంజనేయస్వామి, మానసదేవిలను దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీబాష్యం నవ్యకుమారులు వేదమంత్రాలతో పూజలు చేసి వారికి అమ్మవారి ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం ఆలయంలో సాంప్రదాయబద్దంగా వారికి ఘనంగా సన్మానం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

## రామగిరి ముదిరాజ్ అధ్యక్షునిగా నూనె రాంచంద్రర్

**రామగిరి, జనవరి27, ప్రభాతవార్త**



రామగిరి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా నూనె రాంచంద్రర్ నియమకమైనట్టు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం శుక్రవారం తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాలతో, జిల్లా అధ్యక్షులు పల్లి చంద్రశేఖర్ సూచనలతో రామగిరి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుని నియమకం చెప్పట్టడం జరిగిందని రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం తెలిపారు. ఈక్రమంలో రామగిరి మండల ముదిరాజ్ అధ్యక్షునిగా నూనె రాంచంద్రర్‌ను, అదే విధంగా గజ్జి కనకరాజును, ప్రధాన క్యాదర్శిగా సాగర్ల తిరుపతిని నియమించడంతో పాటు వారికి నియమక పత్రాలను వారికి మంథని డివిజన్ ఇంచార్జీలు అనేవేన సదయ్యా, వేల్పుల సరోజనల చేతుల మీదుగా అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. తమ నియమకంకు సహకరించిన వారందరీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర, జిల్లా నాయకుల సూచనలతో పనిచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో తదితర సంఘం నాయకులున్నారు.

## వరి పొలాలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారులు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



మండలంలోని ఆయా గ్రామాలలో వారినాట్లను మండల వ్యవసాయ అధికారి నాగార్జున శుక్రవారం సందర్శించారు.పెగడపల్లి గ్రామ రైతు నక్కల ఐలయ్యా పొలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వరినాట్లు త్వరగా వేచిన పొలాల నందు ఎక్కువగా మొగుపురుగు గమనించడం జరిగినది దీని వలన మొవ్వ చనిపోవడం జరుగుతుంది దీనికి ఎకరానికి క్లోరంత్రిప్రోల్ 60 ఎంఎల్ లేదా క్లోరంత్రిప్రోల్,లాంబ్డా సీహలోత్రిన్ కలిసి ఉన్న మందు 80 ఎంఎల్ స్ప్రే చేసుకోవలెను లేదా క్లోరంత్రిప్రోల్ గుళికలు 4 కిలోలు ఏకరానికి వేసుకోవాలని,లేదా కార్తప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రామాలు లీటర్ నీటికి కలుపవలెను,యూరియా వాడకంను తాత్కలికంగ నిలిపి ఒకేసారి కాకుండా దపలుగా వేసుకోవాలనీ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏవోలు,రైతులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంకు గోదావరిఖని బస్సు నడపాలని మేనేజర్‌కు వినతి

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం గూడెం గ్రామం మీదుగా బస్సు రాకపోకలు సాగించాలని గోదావరిఖని బస్సు డిపో మేనేజర్ మల్లేశంకి వినతి పత్రం అందజేశారు. గోదావరిఖని - జమ్మికుంట మధ్య రాకపోకలు సాగించే



గోదావరిఖని డిపోకి చెందిన 2 బస్సు సర్వీసులు గూడెం మీదుగా రాకపోకలు సాగించాలని గ్రామానికి చెందిన గోవిందుల రామస్వామి శుక్రవారం డిపో మేనేజర్‌కి వినతి పత్రం అందజేశారు. డిపో మేనేజర్ మల్లేశం సానుకూలంగా స్పందించారని రామస్వామి తెలిపారు.

## నేరాలు-దారుణాలు



## మహిళల పట్ల కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్

**హుజూరాబాద్, ప్రభాతవార్త :**



మహిళల పట్ల ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కౌశిక్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రథమ మహిళ అయిన గవర్నర్ తమిళసైపైన కౌశిక్‌రెడ్డి అభ్యంతరకరమైన రీతిలో మాట్లాడడం సబబు కాదని అన్నారు. రాజ్యాంగబద్దమైన పదవిలో ఉంటూ మరోక రాజ్యాంగబద్దమైన పదవిలో ఉన్న మహిళలపై ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడం సరికాదని అన్నారు. మనదేశంలో స్త్రీలను గౌరవిస్తామని దాన్ని విస్మరించి మహిళపై అభ్యంతరకమైన వ్యాఖ్యలు చేయడం కౌశిక్‌రెడ్డి వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుందని అన్నారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడడం చేస్తే చెల్లుబాటు అవుతుందని అనుకోవడం పొరపాటని అన్నారు. ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు యేముల పుష్పలత, డిసిసి అధికార ప్రతినిధి సొల్లు బాబు, ఎండి అప్సం పాల్గొన్నారు.

## బాలయ్య మృతికి సంతాపం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు పుట్టి పెద్దబాలయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు మృతుని కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలపై, హమాలీ కార్మికుల హక్కులపై వేతనాల పెంపుదలపై, కూలీ రేట్ల పెంపుదల కోసం, హమాలీ సంక్షేమ బోర్డుపైన నిరంతరం పోరాటం చేసిన వ్యక్తియని బాలయ్యాయని కొనియాడారు. సీపీఎం పార్టీ ప్రజా సంఘాల కన్వీనర్ గుగులోతు తిరుపతినాయక్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ.చౌదరి, నాయకులు ఇబ్రహీం, రమేష్, సాయిలు, విఠల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మల్యాల, ప్రభాత వార్త:**



కరీం నగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని కొండ గట్టు వద్ద గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తించిన వ్య క్తి మృ తి చెందినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. మృతి చెందిన వ్యక్తి సుమారు 40 నుండి 50 ఏళ్ళలోపు వయసు ఉంటుందని, అతనికి సంబంధించి గుర్తుపట్టిన వారు వెంటనే మల్యాల సర్కిల్ సిఐ 944061933 కి లేదా మల్యాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ 9440795284 నెంబర్లకు సమాచారం అందించాలని మల్యాల ఎస్ఐ చిరంజీవి కోరారు.


**వేలం ప్రకటన** తేది : 28-1-2023

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ఓదెల గ్రామ పంచాయతీ పరిధీలో గల ఓహెచ్ఎస్ఆర్ 200 కె, వాటర్ ట్యాంక్ జిల్లా పంచాయతీ అధికారి, ఆర్‌సి నెం: ఏ2/606/2022 పిటిఎస్... తేది: 2.7.2022 ద్వారా కుల్చుడమైనదని, ఇట్టి ట్యాంక్ సంబంధించి ఇనుము కు తేది: 03.02.2023 రోజున బహిరంగ వేలం వేయబడునని, ఆసక్తి గల వారు వేలం రోజు వచ్చి వేలంలో పాల్గొనాలి. ఆ వేలం వచ్చిన వారికి ఇనుము మొత్తం డబ్బులు చెల్లించిన తదుపరి ఇవ్వ బడును. ఇట్టి వేలం ఎలాంటి ముందస్తు నోటిస్ లేకుండా రద్దు చేసే అధికారం గ్రామ పంచాయతీకి కలదు.

- పంచాయతీ కార్యదర్శి ఓదెల

# ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

జమ్మికుంట, ప్రభాత వార్త:

బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ మహిళ మోర్చా అధ్యక్షురాలు గర్రెపల్లి నిరూపరాణి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీలో ఉంటూ గతంలో టిఆర్ఎస్ పార్టీకి కోవర్టుగా పనిచేసి దొడ్డి దారిన ఎమ్మెల్సీ పదవి పొందిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి జమ్మికుంటలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్‌పై అసభ్య పదజాలంతో మాట్లాడారని ప్రథమ పౌరురాలు మహిళా అనే కనీస గౌరవం కూడా ఇవ్వకుండా అత్యంత నీచంగా మాట్లాడిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ని



తెలంగాణ మహిళలు క్షమించరని హెచ్చరించారు. మీ తల్లి, మీ అక్క చెల్లెలు కూడా మహిళలే వారిని కూడా ఈ విధమైన పదజాలంతో మాట్లాడతారా...? అని ప్రశ్నించారు. మహిళా సభ్య సమాజం తలదించుకునే విధంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి వెంటనే గవర్నర్ కి, మహిళా సభ్య సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకులు ఇటికాల స్వరూప, గర్రెపల్లి నిరూప రాణి, ఎండి. రజియా, సూల్తానా, స్రవంతి, కేశ స్వరూప, సృజన, లక్ష్మి, సరిత, శిల్ప, ఆశ, శిరీష, రాణి, వెంకటమ్మ, విజయ, స్వరూప, పద్మ, సుశీల, కవిత, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం భవన నిర్మాణానికి నిధుల మంజూరుకై ఎమ్మెల్యే కి వినతి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలంలో యాదవ కులస్థుల సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలని శుక్రవారం మల్యాలలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను యాదవ సంఘం నాయకలు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే యాదవ సంఘం కమ్యూనిటి భవన నిర్మాణంకై నిధులు మంజూరు కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు సంఘ శ్రీనివాస్ యాదవ్, యువజన జిల్లా అధ్యక్షులు కొక్కెర మల్లేష్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువజన నాగుల మనోజ్ కుమార్, పట్టణ అధ్యక్షులు సత్తన్న, మోత్కు మల్లేష్, ఎ. మల్లేష్, గంగన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ రహిత తెలంగాణ కోసమే కేసీఆర్ ఆరాటం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అంధత్వ రహిత తెలంగాణ కోసమే ఆరాట పడుతున్నారని, అందుకే కంటివెలుగు కార్యక్రమాన్ని రూపొందించారని ఎంపీపీ తోట నారాయణ అన్నారు. కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ తోట నారాయణ, సర్పంచ్ యాదగిరి అమ్మాయిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కంటివెలుగు కార్యక్రమంలో గ్రామస్థులంతా వైద్యపరీక్షలు నిర్వహించుకొని, కంటి అద్దాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగిలి గంగనర్సయ్య, వార్డు సభ్యులు మల్లయ్య, శ్యామల, మెడికల్ అధికారులు సమీనా తబస్సుమ్, సూపర్‌వైజర్ ధనుంజయ్, వైద్యాధికారి షజియా, క్యాంప్ ఇంచార్జ్ జెస్సీకుమార్, వరప్రసాద్, డీఈఓ సుప్రియ, ఏఎన్ఎం తిరుపతమ్మ, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, వీఓఏ, పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయం ముందు టీచర్ల ధర్నా

మల్యాల, ప్రభాత వార్త:



ఎన్నో ఏళ్ళుగా అపరిస్కృతంగా ఉన్న తమ డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మల్యాల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు నాలుగు మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు ధర్నా నిర్వహించారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం అంగన్‌వాడీ టీచర్లకు గ్రాడ్యుటి చెల్లించాలని, పెన్షన్లు సగం చెల్లించాలని, ప్రభుత్వ టీచర్లతో సమానంగా ఉద్యోగ భద్రత వేతనం పెన్షన్ అమలు చేయాలని, లేని యెడల మార్చి 1,2,3 తేదిలలో మూడు రోజుల రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియర్ ( సిఐటియు) నాయకురాలు కటకం రజిత ఆధ్వర్యంలో నాయకులు స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నర్సింగరాణికి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

## విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

### -చీఫ్ సెక్యూరిటీ అధికారి

రామగిరి, జనవరి27, ప్రభాతవార్త



సింగరేణి సంస్థలోని ఆస్తు లను కాపాడటంకు సెక్యూరిటీ సిబ్బంది అనుక్షణం విధుల నిర్వ హణలో అప్రమత్తంగా ఉండా లని చీఫ్ సెక్యూరిటీ అధికారి సిహెచ్.శశిధర్ రాజ్ శుక్రవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థలో ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి1 డిజిల్ బంక్, స్కాప్, యార్డులను, స్టోర్ట్ రికార్డులను, వివిధ చెక్‌పోస్టులను ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణతో కలిసి పరిశీలించడంతో చెక్‌పోస్టుల వద్ద వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఓసిపి1 ప్రాజేక్టు అధికారి ఎన్.రాధాకృష్ణతో సమావేశమైనా ఆయన సంస్థలోని ఆస్తులను కాపాడటంకు తీసుకోవాల్సిన వివిధ జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా దొంగతనాలు జరుగకుండా సెక్యూరిటీ సిబ్బంది అనుక్షణం విధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈకార్యక్రమంలో ఓసిపి1 స్టోర్ట్ డిజియం ఉదయ్‌కుమార్, జూనియర్ జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య, తదితరులున్నారు.

కోరుట్ల వార్త

## బిఆర్ఎస్ పార్టీ మానకొండూర్ ఎస్‌సి సెల్ అధ్యక్షుడుగా సంగుపట్ల మల్లేశం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన సంగుపట్ల మల్లేశంను మానకొండూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షుడిగా నియమిస్తూ శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిన్నెర సారయ్య, పాశం అశోక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన పులికోట రవి - లక్ష్మి కుమారుడు వంశీకృష్ణ - భవాని వివాహం జమ్మికుంట పట్టణంలోని శంకర్ నందన గార్డెన్స్‌లో శుక్రవారం జరగగా బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ ఇంచార్జ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు, ఆవుల తిరుపతి, కారింగుల రాజేందర్, పోతుల రాజు, భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంథని విద్యాభివృద్ధికి అవిశ్రాంత పోరాటం చేద్దాం

### - విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రాంత విద్యా భివృద్ధికి సమె క్యంగా అందరు కలసి కృషి చేద్దామని మంథని విద్యార్థి యువత అద్య క్షుడు కొండేల మారుతి అన్నారు. శుక్ర వారం విద్యార్థి యువత కార్యా లయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. 1904నుండి ప్రారంభమైన ప్రభుత్వ విద్య అంచెలం చెలుగా అభివృద్ధి జరుగుతుందని ఇంకా విస్తృత పరచాలన్నారు. మంథని ప్రాంతంలో భవిష్యత్తులో విద్యార్థులకు కావల్సిన అవసరాలు, సౌకర్యాలు సమకూరే విధంగా కార్యచరణ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పలువురు విద్యాభిమానులు విద్యాభివృద్ధికి తమవంతుగా సహాకారం అందించే విధంగా ముందుకు రావటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ న్యాయవాది మాదిడి ప్రభాకర్‌రెడ్డి, రిటైర్డు అధ్యాపకులు చందుపట్ల సుధాకర్‌రెడ్డి, రామడుగు మారుతి తదితరులు పాల్గొన్నారు.




# సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్‌కు సన్మానం



**జగిత్యాల,ప్రభాతవార్త :**
సీనియర్ సిటిజన్స్ పెన్షనర్లకు అందిస్తున్న విశిష్ట సేవలకు సీనియర్ సిటిజన్స్, పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్ కుమార్‌ను టీఎన్జీవోల జగిత్యాల జిల్లా సంఘం అధ్యక్షుడు భోగ శశిధర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని టిఎన్జీవో భవన్ ముందర జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరణ జాతీయ జండాను టీఎన్జీవో జిల్లా భోగ శశిధర్ ఆవిష్కరించారు. రెవెన్యూ భవన్ ఆవరణలో ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం ముందర జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేసిన ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్‌ను, అంబుడ్స్ మెన్ జిల్లా అధికారి రెడ్డిని, జగిత్యాల అర్బన్ తహశీల్దార్ రవీంధర్‌లను టీ ఉద్యోగుల జెఏసి చైర్మన్ భోగ శశిధర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవో కార్యదర్శి నాగేంధర్ రెడ్డి, రెవెన్యూ జిల్లా కార్యదర్శి కృష్ణ, టిఎన్జీవో, టీ రెవెన్యూ, టీ పెన్షనర్స్, టీ సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటి జమున మృతి పట్ల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలి సంతాపం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



సినీ నటి జమున మృతి పట్ల జగిత్యాల జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి సంతాపం వ్యక్తం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తరపున రాజమండ్రి నుండి 1989లో లోక్‌సభ ఎంపిగా పని చేశారని, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పనిచేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతో జమునకు విడదీయరాని అనుబంధం ఉందని అన్నారు. తుది శ్వాస వరకు కాంగ్రెస్‌పార్టీతో సత్సంబంధాలు కొనసాగించారని అన్నారు. జమున కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ఎంపిటిసి తల్లి అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల రూరల్ మండల బాలపెల్లి గ్రామ బిఆర్ఎస్ ఎంపిటిసి రత్న, నాయకులు గుంటి రవి గార్ల తల్లి గుంటి కొమురవ్వ గురువారం గుండె పోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి అంతిమ యాత్రలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట ఎంపిపి రాజేంద్ర ప్రసాద్, ఎచ్‌సిఎ జిల్లా మెంబర్ దావ వసంతసురేష్, సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ గంగారెడ్డి, కౌన్సిలర్ కోరే గంగమల్లు, నాయకులు గంగారెడ్డి, కడ మహేష్, మల్లేష్, మహేంధర్, తదితరులు ఉన్నారు.

## 29న భోగ శ్రావణికి మద్దతుగా ఛలో జగిత్యాల

### -పద్మశాలి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి

**సుల్తానాబాద్,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లాలో పద్మశాలి ముద్దుబిడ్డ జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ బీసీ నాయకురాలు భోగ శ్రావణి ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భోగ శ్రావణి ని అవమానిస్తూ, అభివృద్ధి పనులకు సహకరించక, మనస్థాపానికి గురి చేయటాన్ని దీన్ని మేము పూర్తిస్థాయిలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వేముల రామ్మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి లు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ వెంటనే పద్మశాలి ఆడపడుచు మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి కి క్షమాపన చెప్పాలని, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని జగిత్యాల ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ వెంటనే దీనిపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కేటీఆర్ కు జగిత్యాలలో జరిగిన పరిణామాలు వాట్సాప్ ద్వారా తెలియపచటం జరిగిందని అన్నారు. 29న ఆదివారం రోజున భోగ శ్రావణి కి మద్దతుగా జగాత్యాలలోని పద్మశాలి భవన్ కు తెలంగాణ రాష్ట్రంలోని 33జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతున్నారని పెద్దపల్లి జిల్లాలోని ప్రతి పద్మశాలి జగిత్యాలకు తరలివచ్చి భోగ శ్రావాణికి అండగా నిలవాలని కోరారు.

## కంటి వెలుగును ప్రారంభించిన ఎంపిపి

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పయ్యపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మ్యాకల లతమల్లేషం ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి మెన్నేని స్వర్ణలతరాజనర్సింగరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చీకట్ల సింధూమహేంధర్, ఉప సర్పంచ్ చిగుర్ల ధర్మేంధర్, వార్డు సభ్యులు, హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్లు, సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎం ఆశావర్కర్లు, గ్రామ స్థాయి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల రూరల్ మండల చల్‌గల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండలోజు పేరుమాండ్లు తల్లి నర్సమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, గ్రామానికి చెందిన గుగ్గిళ్ల తిరుపతి తండ్రి రాజం అనారోగ్యంతో మరణించగా వారి కుటంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట చల్‌గల్ గ్రామ నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్.రమణను కలిసిన మున్సిపల్ కౌన్సిలర్లు

### తాజా పరిస్థితిపై చర్చ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ రెండు రోజుల క్రితం జగి త్యాల ఎమ్మెల్యే డా. సంజ య్ కుమార్‌పై ఆరోప ణలు చేస్తూ తన చైర్మన్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కాగా శుక్రవారం బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఎమ్మెల్సీ రమణను కలిసి తాజా పరిస్థితిపై చర్చించారు. కౌన్సిలర్లు భోగ శ్రావణి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లయితే చైర్‌పర్సన్‌గా కొనసాగడం తమకు ముమ్మాటికి ఇష్టం లేదని ఎల్ రమణకు వివరించారు. కౌన్సిలర్ల నిర్ణయాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాటు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు తెలియజేస్తామని, అదిష్టానం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. అదిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కౌన్సిలర్లకు ఎమ్మెల్సీ రమణ సూచించినట్లు సమాచారం. కాగా మున్సిపల్ చైర్మన్ రాజన్నపై జగిత్యాలలో చర్చ మెదలైంది రాజీనామా ఆమోదిస్తే పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ నుండి ఎవరు చైర్మన్ అవుతారు. అంతే కాకుండా భోగ శ్రావణి టిఆర్ఎస్ పార్టీలోనే ఉంటుందా లేదా బిజెపి పార్టీలోకి వెళ్తుందా అనే విషయంపై పట్టణంలో పలువురు చర్చించుకుంటున్నారు.

## కొడిమ్యాలలో విద్యార్థి చైతన్య సదస్సు

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



సుభాష్ చంద్రబోస్ జయంతి వారోత్సవాల సందర్భంగా అక్షయ గార్డెన్స్‌లో విధ్యార్థి చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా అప్పాల ప్రసాద్, ప్రముఖ వైద్యులు ఈఎన్‌టి డా. రమేష్, సఖీ జిల్లా బాధ్యులు మనీలా వక్తలుగా పాల్గొన్నారు. విశ్వ గురువు స్థానంలో భారతదేశం నిరంతరం నిలపాలని ఎంతో చరిత్ర గల మన దేశ చరిత్ర గురించి అప్పాల ప్రసాద్ ముక్య వక్తగా తెలియజేశారు. ఎన్ని సంస్కృతిలు నాగరికతలు అంతరించిన భారత జీవన విధానం వల్లనే మన సంస్కృతి నాగరికత నిలబడిందని ఆయన అన్నారు. గొప్పగొప్ప వ్యక్తుల గురించి ఆయన విద్యార్థులకు తెలియజేశారు. యువత చెడు దారి పట్టకుండా దేశం అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ఉందని అప్పాల ప్రసాద్ అన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్ర మంలో ఫౌండేషన్ సభ్యులు అనిల్, అమరేంధర్, బాబు, సురేంధర్, కరుణాకర్, కవాసు, పవన్, రాకేష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## గోపా క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెసర్స్ అసోసియేషన్ (గోపా) జగిత్యాల జిల్లా శాఖ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా లైబ్రరీ చైర్మన్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు డా. చంద్రశేఖర్‌గౌడ్.

## పేద విద్యార్థికి రూ.10 వేలు ఆర్థికసాయం

**ధర్మపురి, ప్రభాతవార్త :**



ధర్మపురికి చెందిన నిరుపేద విద్యార్థి సుద్దపెల్లి మధుకు పుస్తకాల కొనుగోలు కోసం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ తన మిత్రుడి ద్వారా రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. మధు ఇంటర్‌తో పాటు టిటిసి పూర్తిచేయగా, ప్రస్తుతం ఉపాధ్యాయ ఉద్యోగం కోసం సిద్దమవుతున్నాడు. కాగా పేదరికం కారణంతో పుస్తకాలు కొనుగోలు చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా తనకు కొంత సాయం అందించాలని దినేష్‌ను సంప్రదించాడు. దినేష్ తన మిత్రుడైన పాలేపు హరిప్రసాద్ ద్వారా రూ.10 వేలు సాయం చేయించారు.

మెటుపల్లి వార్త

# రసాభాసాగా సాగిన ముత్తారం మండల సర్వసభ్య సమావేశం

**- అధికారులపై అధికార పార్టీ నేతల ఆగ్రహం - సమస్యలను పరిష్కరించాలని అధికారులపై మండిపాటు**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం రసాభాసాగా కొనసాగింది. సర్వసభ్య సమావేశంలో అధికారులపై అధికార పార్టీ నేతలు మండిపడ్డారు. మండలంలోని సమస్యలను సత్వరమే పరిష్కరించడం లేదంటూ అధికారులు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ డ్యాంల నిర్మాణం పేరుతో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఓడేడు ఎంపిటిసి పోతిపెద్ది కిషన్



రెడ్డి ఇరిగేషన్ అధికారులపై మండిపడ్డారు. ఈ చెక్ డ్యాంల నిర్మాణంతో రైతులకు పంటలు పండించేందుకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. మిషన్ భగీరథ పథకం గ్రామాల్లో సరిగ్గా అమలు కావడం లేదని, అధికారుల నిర్లక్ష్యంపై త్వరలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ముత్తారం మండల కేంద్రంలో ఎస్ఆర్ఎస్పి కెనాల్ భూములు కబ్జాకు గురవుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు ఎస్ఆర్ఎస్పి అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఎంపిపి జక్కుల ముత్తయ్య జోక్యం చేసుకొని సభ్యులను సముదాయిస్తూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారి తనంగా పని చేయాలని సూచించారు కార్యక్రమంలో ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, తహశీల్దార్ కె.వరంధన్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, సర ్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, సర్పంచ్‌లు సిరికొండ బక్కారావు, నెత్తెట్ల మహేందర్, మేడగోని సతీష్ గౌడ్, సంపత్ రావు, ఎంపిటిసిలు అల్లం తిరుపతి, బియ్యాని శ్యామల సదానందం, దొడ్డ గీతారాణి, పోతిపెద్ది కిషన్ రెడ్డి, రాగమల్ల పోశమ్మతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పేదింటి యువతి వివాహానికి పుస్తె, మట్టెలు అందజేత

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణానికి చెందిన నిరుపేదలైన వడ్డేపల్లి నర్సయ్య కూతురు వివాహానికి సుఖీభవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్గనైజేషన్ సభ్యుడు జడల ప్రభాకర్ పుస్తె, మట్టెలను శుక్రవారం అందజేశారు. కాగా పేదింటి యువతి వివాహానికి పుస్తె, మట్టెలను అందజేసి సుఖీభవ ఆర్గనైజేషన్ పలువురికి ఆదర్శంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బొక్కెనపల్లి నాగరాజు, బత్తుల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పరీక్ష పే చర్చను వీక్షించిన బిజెపి నాయకులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్‌లో కరస్పాండెంట్ మహర్షి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రధాని పరీక్ష పే చర్చను బిజెపి నాయకులు విద్యార్థులతో కలిసి శుక్రవారం వీక్షించారు. బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నియోజకవర్గ ఇంచార్జి డా.జెఎన్.వెంకట్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు దొనికెల నవీన్, బిజెపి, బిజెవైఎం నాయకులు కలికోట శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మల్లాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రధాని పరీక్ష పే చర్చ కార్యక్రమంను విద్యార్థులతో కలిసి బిజెపి నాయకులు శుక్రవారం వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, రాష్ట్ర నాయకులు సాంబారి ప్రభాకర్, నాయకులు చెట్టపల్లి సుఖేందర్‌గౌడ్, గున్నాల శ్రీనివాస్, మోకు రాజేంధర్, పుప్పాల మహేష్, ఎర్ర రాజు, చింతకింది రాజు, మిట్టపల్లి కృష్ణమూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదవ చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వేల్పుగొండ కొమురయ్య

పాలకుర్తి, ప్రభాతవార్త.



యాదవ చైతన్య వేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి గ్రామానికి చెందిన వేల్పుగొండ కొమురయ్య యాదవ్‌ను రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేష్ యాదవ్ నియమించారు. ఈ మేరకు ఆయన నియామకపు పత్రాన్ని కొమురయ్యకు అందజేశారు. తనకు యాదవ సంఘం ఉపాధ్యక్షునిగా పదవీ కట్టబెట్టినందుకు కొమురయ్య చైతన్యవేదిక రాష్ట్ర నాయకులు అశోక్ యాదవ్, వల్లపు మధుయాదవ్, గొర్ల దేవేందర్ యాదవ్, బిసిల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడుతానని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన వేల్పుగొండ కొంరయ్య పేర్కొన్నారు.

## కంటి వెలుగు ద్వారా కంటి సమస్యలు దూరం వైద్యాదికారి నిస్సిక్రిస్టినా

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో కంటి వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కళ్ల సమస్యల పరిష్కారం అవుతాయని ఎలిగేడు వైద్యాధికారి నిస్సిక్రిస్టినా అన్నారు. శుక్రవారం ఎలిగేడు గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరంలో 135 మందికి కంటి పరీక్షలు చేసి 23 మందికి రీడింగ్ అద్దాలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు క్యాంపు డాక్టర్ స్వప్న,డాటా ఎంట్రి ఆపరేటర్ మానస,ఏఎన్ఎంలు శిరీష,అమృత,ఆశలు పాల్గొన్నారు.

## పేదలకు ఆహార ప్యాకెట్ల పంపిణీ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డిస్టిక్ 320 జి గవర్నర్ లయన్ చిధుర సురేష్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ఖాదీ కాంప్లెక్స్ ఆవరణలో పేదలకు పులిహోర ఆహార ప్యాకెట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కట్కం రాకేష్, సభ్యులు ఇల్లెందుల శ్రీనివాస్, ఇందూర్ రాకేష్, గంగ జీవన్, బాస నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను తనిఖీ చేసిన అధికారులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



గ్రామ పంచాయితీ అవార్డులలో భాగంగా మండలంలోని డబ్బా, ఫకీర్ కొండాపూర్, వర్షకొండ గ్రామాలను అధికారులు సందర్శించి శుక్రవారం ఫీల్డ్ వెరిఫికేషన్ చేశారు. డబ్బా గ్రామంలో మండల స్పెషల్ ఆధికారి వెంకట్‌రెడ్డి, ఫకీర్ కొండాపూర్ లో డిప్యూటీ ఈఈ ఎం.ఆనంద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, వర్షకొండలో ఈఈ పంచాయితీరాజ్ జగిత్యాల ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను గ్రామాల్లో పరిశీలించి జిల్లా కార్యాలయానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కట్కం ప్రభు, మండల పంచాయితీ అధికారి దొండ కృపాకర్, సర్పంచ్‌లు గుంటి లక్ష్మి, లింగంపల్లి గంగాధర్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు వెంకట్, ఉపసర్పంచ్‌లు మంగినిపల్లి లక్ష్మణ్, నాయకులు తుకారాం, పంచాయితీ కార్యదర్శులు రాకేష్, రాణి, సరిత, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీగా పెరిగిన పోస్టల్ వడ్డీ రేట్లు

పాలకుర్తి, ప్రభాతవార్త.

దేశ వ్యాప్తంగా ఈఏడాది తపాలా శాఖలోని అన్ని పోస్టల్ పథకాలకు భారీగా వడ్డీ రేట్లు పెరిగాయని గోదావరిఖని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బసంతనగర్ పోస్టాఫీస్‌ను సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, పొదుపు పథకాల్లో భాగస్వామ్యులు కావాలని ఆయన సూచించారు. ప్రతీ మూడు నెలకు ఒకసారి పోస్టాఫీస్ వడ్డీ రేట్లు సవరించడం ఉంటుందని, ఇందులో భాగంగానే జనవరి 1, 2023 నుంచి పోస్టల్ వడ్డీ రేట్లు భారీగా పెరిగాయని ఆయన అన్నారు. ఎస్‌బికి సంబంధించి 4శాతం, ఆర్‌డికి సంబంధించి 5.8శాతం, ఈడికి సంబంధించి 6శాతం, టిడి రెండు సంవత్సరాలది 6.8శాతంతోపాటు నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్‌లో 7శాతం, కిసాన్ వికాస్ పత్రలో 7.2శాతం, సీనియర్ సిటిజన్‌లో 8శాతం, సుకన్య సమృద్ధి యోజనలో 7.6శాతం, పిపిఎఫ్ అకౌంట్‌లో 7.1శాతం వడ్డీ రేట్లు పెరిగినట్లు తెలిపారు. పెరిగిన వడ్డీ రేట్లను మరింత అవగాహన పరిచేందుకు ఈ నెల 28న గోదావరిఖని పోస్టాఫీస్‌లో, అలాగే బసంతనగర్, రామగుండం యైటింక్లయిన్‌కాలనీ, విఠల్‌నగర్, ఫర్టిలైజర్ సిటీ పోస్టాఫీసుల్లో ఓపెన్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు.

## గర్భిణీలకు సాముహిక సీమంతం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని కొనరావుపేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో సిబిఐ పోషణ అభియాన్‌లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సాముహిక సీమంతంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోరెపు శ్యామల మురళి మాట్లాడుతూ గర్భిణిలు, తల్లులు, లబ్దిదారులు పౌష్టికాహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని తెలిపారు.అలాగే తగిన విశ్రాంతి, మంచి పౌష్ఠ్రికాహారం, ముర్రు పాల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారు జనార్ధన్, వార్డు సభ్యులు, సూపర్ వైజర్ హేమదీ బేగం, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం వైద్య సిబ్బందికి ఘన సన్మానం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని కొనరావుపేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు వైద్యాధికారిక అంజిత్‌రెడ్డి, డా.ప్రవీణ్‌కుమార్, కంటి అద్దాల అపరేటర్ గంగాధర్‌లను ఉపసర్పంచ్ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించి విజయవంతం చేసేందుకు కృషి చేసిన పంచాయితీ కార్యదర్శి రాజ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారు జనార్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు జక్కని పరందాములు, గణేష్, నాయకులు మురళి, అనిరెడ్డి అనంద్‌రెడ్డి, సూపర్‌వైజర్ హేమలత, ఎఎన్ఎంలు సువర్ణ, అంగన్‌వాడీలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుని రక్తదానం

కోరుట్ల, ప్రభాతవార్త



కథలాపూర్ మండలంలోని తాండ్రియాల గ్రామానికి చెందిన ఓ గర్భిణీ స్త్రీ ఆపరేషన్ నిమిత్తం పట్టణంలోని ఓ ఆస్పత్రిలో చేరింది. ఆమెను పరీక్షించిన వైద్యులు ఏ-పాజిటివ్ రక్తం అవసరమని తెలిపారు. విషయం తెలిసిన చిప్ప మహాంత్ అనే యువకుడు మాడవేని సునీల్ ఆశ్రయించగా, సునీల్ రక్తదానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన సునీల్ ఆస్పత్రి వైద్యులతో పాటూ రోగి బంధువులు, ఏబీవీపీ నాయకులు అభినందించారు.

# సర్వ సభ్యసమావేశంలో సమస్యలపై గళమెత్తిన సభ్యులు

## నిధుల మళ్లింపుపై సర్పంచ్‌లు ఆందోళన

## అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి.. ఎంపీపీ శోభ

పెగడపల్లి- ప్రభాతవార్త :

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గోలి శోభ సురేందర్ అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వ యంతో పని చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు. సమావేశంలో సమస్య లపై సభ్యులు గళమెత్తారు. సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యుల సమస్యలను అధికారులు పట్టించు కోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బతికపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభరాణి మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లించటంతో అప్పులు ఎలా తీర్చాలని, బంగారు నగలను తాకట్టు పెట్టి అభివృద్ధి చేస్తే నిధులు



మళ్లించటంతో సర్పంచ్‌ల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందన్నారు. విద్యుత్ శాఖ వసూలు చేస్తున్న ఏసీడి బిల్లులతో పేద ప్రజల నడ్డి విరుస్తు న్నారని ల్యాగలమర్రి ఎంపిటీసీ మందపెల్లి అంజయ్య, బతికపల్లి ఎంపిటీసీ చింతకింది అనసూర్య ఆగ్రహవ వ్యక్తం చేసారు. ఒకవైపు స్వచ్ఛ భారత్ అంటూనే మరోవైపు మరుగుదొడ్ల, మురికి కాలువల నిర్మాణాలు పూర్తైన వాటికి నిధులు ఇవ్వటం లేదని నంచర్ల సర్పంచ్ గోలి మహేంధర్ రెడ్డి సభ దృష్టికి తీసుకవచ్చారు. సర్వ సభ్య సమా వేశానికి ఆటవి, ఆర్టీసీ, ఆర్ అండ్ బీ అధికారులు ఎందుకు సభకు హాజరు కాటం లేదని సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఎల్లాపూర్ ఎంపిటీసీ కొత్తపెల్లి రవీంధర్ అన్నారు. మిషన్ భగీరథ నీళ్ల రావటం లేదని సమస్యను త్వరగా పరిష్క రించాలని లేని చో వేసవి కాలంలో త్రాగు నీరుకు ఇబ్బంది అవుతుందని రాంబద్రునిపల్లి సర్పంచ్ కోరుకంటి రాజేశ్వర్ రావు కోరారు. పక్క భవనాలు ఉన్నా అంగన్‌వాడి కేంద్రాలకు విద్యుత్ కలెక్షన్ ఇవ్వాలని ఆరవెల్లి సర్పంచ్ ఉప్పులంచ లక్ష్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, నంచర్ల సింగల్ విండొ చైర్మన్ మంత్రి వేణు గోపాల్, ఎంపిడివో పుల్లయ్య, నయాబ్ తహ పీల్దార్ శ్రీనివాస్, సిడిపివో నర్సింగ రాణి,



వైద్యాదికారి నరేష్, పశు వైద్యాధి కారి విక్రమ్, ఎఓ జ్యోతి, విద్యుత్ శాఖ ఎఈ శ్రీనివాస్, ఎపీయం సమత, ఎపివో వేణు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గడపగడపకు కాంగ్రెస్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని 5, 22వ వార్డుల్లోని టీచర్స్ కాలనీ, అయ్యప్ప స్వామి దేవాలయం, కొంతం వాడ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు శుక్రవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయన దృష్టికి ఆయా ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకు వచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని, అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా తయారయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా దేశంలో, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి లేదని అన్నారు. రానున్న రోజుల్లో ప్రధాని మోడీ, సిఎం కెసిఆర్ పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, నెత్తెట్ల కుమార్, గన్నమనేని తిరుపతి రావు, బండ లింగారావు, పిడుగు సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, షేరు రాజేష్, అనుమల నరేష్, తాండూరి శ్రీమాన్, గంగుల వెంకటేష్, చుంచు శ్రీకాంత్, పూదరి చందు తదితరులున్నారు.

## యువతకు క్రికెట్ కిట్స్ అందజేసిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం చీమలపేట గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులు



కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను క్రికెట్ కిట్స్ కావాలని కోరగా వెంటనే స్పందించి క్రికెట్ కిట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా బొద్దుల మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లోన్ కాకుండా క్రీడలపై దృష్టిపెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చాతల్ల కాంతయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, సేవాదళం జిల్లా నాయకుడు జెట్టి సతీష్, తొంటి శ్రీకాంత్, బీరయ్య, హరీష్, రమణ, రమేష్, రాజు, అముండ్ల శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## 29న రాష్ట్ర త్రోబాల్ సంఘం సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

హైదరాబాద్ దోమలగూడలోని గవర్నమెంట్ ఫిజికల్ ఎడ్యూకేషన్ కాలేజీలో ఈ నెల 29న ఆదివారం ఉదయం 10గంటలకు రాష్ట్ర త్రోబాల్ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు టి.క్రిష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాశం ఓదెలు యాదవ్ తెలిపారు. సమావేశానికి పాత జిల్లాల త్రోబాల్ సంఘం ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని, భవిష్యత్ కార్యాచరణ చేయడం జరుగుతుందని, సమావేశానికి ప్రతి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వారు విధిగా రావాలని కోరారు.

## రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి ప్రభారి ఆరుముళ్ల పోచం పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని జిఎం కాలనీలో బిజెపి జనగామ మండల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని మోడీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని, గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జనగామ మండల అధ్యక్షులు జనగామ రాజలింగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, మామిడి వీరేశం, పిడుగు క్రిష్ణ, రావుల రాజేందర్, వడ్డెపల్లి రాంచంద్రా రెడ్డి, భాషబోయిన వాసు దేవ్ తదితరులున్నారు.

## పెళ్లికూతురుకు అండగా ఏగోలపు చారిటబుల్ ట్రస్ట్

ఎలిగుడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన పెనుకుల లక్ష్మీ తిరుపతిల కూతురు లాస్యకు పెళ్లి నిశ్చయముకాగా నిరుపేద కుటుంబమని సహచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సదయ్యగౌడ్ వెంటనే స్పందించి పెళ్లికూతురికి పెళ్లి చీర, బియ్యాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి ట్రస్ట్ ద్వారా ఎందరికో



సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగుంట శ్రీనివాస్‌గౌడ్, బత్తిని కిష్టయ్యగౌడ్, మినుగు సమ్మయ్య, నరసయ్య, కవ్వంపల్లి శేఖర్, ముంజంపల్లి అరవింద్, చెంచుల నాగరాజు, సంపత్, నగేష్, తిరుపతి, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.




## స్వగ్రామానికి సేవ చేస్తేనే సంతృప్తిగా ఉంటుంది

### పొనుగోటి శ్రీనివాస రావు

వెల్గటూర్,ప్రభాతవార్త :



పుట్టిన ఊరుకు సేవ చేస్తేనే సంతృప్తిగా ఉంటుందని వెల్గటూర్ మాజీ ఎంపిపి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస్‌రావు అన్నారు. ఎండపల్లి మండలం పాతగూడూర్ గ్రామంలో పూసల సంఘం ఆధ్వర్యంలో మినీ ఫంక్షన్ హాల్‌ను నిర్మించారు. దానికి పిఎస్ఆర్ నామకరణం చేయగా దానిని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోనుగంటీ శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత గూడూర్ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని, రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేసేందుకు నా వంతుగా కృషి చేస్తానని పిఎస్ఆర్ అన్నారు. ఈ సందర్భంగా పూసల సంఘం అధ్యక్షుడు చెరుకూరి బుచ్చయ్య, గ్రామ ప్రజలు పిఎస్ఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బి.సుధారాణి రామస్వామి ,గెల్లు శేఖర్, నూనె శ్రీనివాస్, కొంగల చంద్రారెడ్డి, జక్కుల రవి, కొప్పుల సాగర్, ఎలుకరాజు, సింహాచలం జగన్, అజిత్, నలిమేల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో పిచ్చికుక్క దాడి, ఆరుగురికి తీవ్ర గాయాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున పిచ్చి కుక్క స్వైరవిహారం ఆరుగురిని తీవ్రంగా కరిచి గాయపరిచినట్లు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గత రెండు రోజుల నుండి రోజంతా వీధుల్లో తిరుగుతూ దొరికిన వారిని దొరికినట్లుగా పిచ్చి కుక్క కరుస్తూ చేతికి దొరక కుండా పారిపోయినట్లు గ్రామస్థులు తెలిపారు. గాయాల పాలైన ఆరుగురు బాధితులకు హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించినట్లు, వారిలో గూడెపు కనుకవ్వ అనే మహిళ పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా ఉండటంతో కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరిలించినట్లు వారు తెలిపారు. శుక్రవారం సాయంత్రం సమయం వరకు కూడా పిచ్చి కుక్క ఆచూకీ దొరపోవడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పిచ్చి కుక్క విషయంలో గ్రామస్థులు తగు జాగ్రత్తలు పాటించాలని, పిచ్చికుక్కను పట్టుకుంటామని, చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకో వాలని సర్పంచ్ పెద్దపల్లి భవాని ఆరుణ్‌కుమార్ గ్రామస్థులను కోరుతున్నారు.

# ఇండోర్ స్టేడియం ఓపెన్ జిమ్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మేజర్ పంచాయతీలో నిర్మించిన గ్రామీణ క్రీడా ప్రాంగణం, ఓపెన్ జిమ్‌లను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యుర్థులతో కలిసి ఆయన వివిధ ఆటల పోటీలలో పాల్గొన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో క్రీడా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు గాను ప్రత్యేకించి పలు రకాల పరికరాలతో ఓపెన్ జిమ్‌లను, ఇండోర్ స్టేడియంలలో వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించుకునేందుకు వీలుగా క్రీడాకాంగనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులను క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, వైస్ ఎంపిపి పోతాను రవి, ఎంపిడివో శైలజ, తహశీల్దార్ సుజాత, పంచాయతీ ఈవో రవీందర్, ముత్యంపేట సర్పంచ్ శైలజ, తహశీల్దార్ సుజాత, పంచాయతీ ఈవో రవీందర్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు హజరుద్దీన్, తాటిపల్లి మాజీ ఎంపిటిసి బెజ్జంకి చిన్న దుర్గయ్య, నాయకులు గడ్డం మల్లారెడ్డి, వలి మహ్మద్, బుచ్చన్న, రౌతు రవి వర్మ, తాటిపాముల రాజేందర్, సింగిల్ విండో డైరెక్టర్ తాటిపాముల జగదీశ్వర్, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, జున్ను సురేందర్, మునుగూరి రాకేష్, రంజీత్, కోరుట్ల రవి, చందు లు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఘనంగా టిబిజికెఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- సింగరేణిలో యువ కార్మికులతో నవశకానికి నాంది పలికిన టిబిజికెఎస్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** టిబిజికెఎస్ పురుడు పోసుకొని రెండు దశాబ్దాల కాలంలో గత సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి తీసుకు వచ్చి ప్రస్తుతం సింగరేణిలో వేలాదిగా యువ కార్మికులతో నవశకానికి నాంది పలికిన యూనియన్ టిబిజికెఎస్ అని వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గని ఫిట్ సెక్రటరీ దాసరి నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెంగర్ల మల్లయ్య మాట్లాడుతూ సింగరేణిలో 20 ఏళ్ల పూర్తి చేసుకున్న టిబిజికెఎస్ కార్మికులకు ఎన్నో హక్కులను సాధించి పెట్టిందని అన్నారు. జాతీయ కార్మిక సంఘాలకు ధీటుగా కార్మికుల హక్కులకు రక్షణగా టిబిజికెఎస్ నిలుస్తోందని అన్నారు. ప్రధానంగా జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలు సాధించి సింగరేణి కార్మికులకు టిబిజికెఎస్ అండగా ఉందని అన్నారు. సింగరేణిలో ప్రత్యేక చొరవ తీసుకొని సిఎం కెసిఆర్ ఆదేశాలతో టిబిజికెఎస్ ఎన్నో హక్కులు సాధించి పెట్టిందని చెప్పారు.

# సింగరేణి కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన నీటిని అందించాలి




**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు బిఎంఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నాను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ సింగరేణి కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమానికి యాజమాన్యం గాలికి వదిలేసిందని అన్నారు. సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క రాజకీయ జోక్యం పెరిగిపోయిందని అన్నారు. రక్తాన్ని చెమటగా మార్చి ప్రాణాలను తెగించి బొగ్గు ఉత్పత్తి చేస్తూ సింగరేణిని పురోభివృద్ధిలో నడిపిస్తున్న కార్మికులను యాజమాన్యం పట్టించుకోవడం లేదని అన్నారు. గోదావరిలో నీరు నిల్వ ఉన్న కారణంగా రంగు మారిన నీరు కార్మిక కాలనీలకు ఎన్నో సార్లు సరఫరా అయినప్పటికీ తూతూ మంత్రంగా చర్యలను చేపడుతుందని, శాశ్వత పరిష్కారం చూపడం లేదని అన్నారు. వెంటనే కార్మిక కాలనీలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని, అప్పటి వరకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వై.సారంగపాణి, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, వడ్డెపల్లి కుమార్, అరుకాల ప్రసాద్, మాదాసు రవీందర్, గాజుల వెంకటస్వామి, మంచినీళ్ల స్వామి, తాట్ల లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్, పోతరబోయిన విజయ్ కుమార్ తదితరులున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్‌కు మరమ్మత్తులు




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి గర్ల్స్ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ కోవిడ్ లాక్ డౌన్ కారణంగా నిరుపయోగంగా ఉండిపోవడంతో కాలేజీలో చదివే విద్యార్థినులకు తాగునీటికి ఇబ్బందులు పడుతుండగా కళాశాల ప్రిన్సిపాల్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జి ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ చిదుర సురేష్‌ను సంప్రదించారు. స్పందించిన ఆయన పెద్దపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 30వేల రూపాయలు వెచ్చించి రిపేర్ చేయించారు. ఈ మేరకు శుక్రవారం పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిదుర సురేష్ జన్మదినం సందర్భంగా వాటర్ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, పెద్దపల్లి అధ్యక్షులు రేకులపల్లి శశాంక, సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, ట్రెజరర్ వేల్పుల రమేష్, డిస్ట్రిక్ట్ చీఫ్ మోటివేటర్ బండ బాబురావు, సీనియర్ సభ్యులు అజీజ్, డివిఎస్ మూర్తి, ప్రిన్సిపాల్, అధ్యాపకులున్నారు.

# చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న రామగుండం ఎమ్మెల్యే



**పాలకుర్తి, ప్రభాతవార్త:** రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శుక్రవారం సాయంత్రం మండలంలోని గుడిపల్లి చెన్న కేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కానుకలు సమర్పించారు. నియోజక వర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన స్వామివారిని వేడుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం జరిగింది. ముగింపు రోజు శుక్రవారం నాడు రథోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ కొప్పు పుష్పలత, ఎంపిటిసి గంగాధర రమేష్ గౌడ్, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, మండల పార్టీ అధ్యక్షులు ఇంజపురి నవీన్, ఇతర టిఆర్ఎస్ నాయకులు మదన్ మోహన్ రావు, తంగెడ అనిల్ రావుతోపాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న మంథని సిఐ



**మంథని - ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని సిఐ సతీష్‌కు జిల్లా కలెక్టర సంగీత సత్యనారాయణ ప్రశంసాపత్రాన్ని అందించారు. పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో జిల్లాలో ఉత్తమ పోలీస్ సిఐగా సతీష్‌ను గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందించారు. మంథని ప్రాంతంలో శాంతిభద్రతలన కాపాడటంలో అదేవిధంగా నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణతో పాటు యువకులు సరైన మార్గంలో నడుచుకునే విధంగా తరుచూ వారికి కౌన్సిలింగ్‌లు ఇవ్వటం లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టుతున్న సిఐ సతీష్ చేస్తున్న సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం రిపబ్లిక్ దినోత్సవం రోజున ప్రశంసాపత్రాన్ని అందించి గౌరవించారు. మంథని సిఐ సతీష్ ఉత్తమ సిఐగా ప్రశంసాపత్రం అందుకోవటం పట్ల మంథని ఎస్సై వెంకటేశ్వర్, మంథని తాహాసీల్దార్ బండి ప్రకాశ్ తో పాటు పోలీసు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# రక్షణపై సమీక్ష సమావేశం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రక్షణపై గుర్తింపు సంఘం, అన్ని జాతీయ సంఘాలతో, ఓసిపి అధికారులతో జిఎం ఎ.మనోహర్ శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా రక్షణాధికారి బచ్చ రవీందర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏరియాలో గత 5 సంవత్సరాలలో జరిగిన అన్ని రకాల ప్రమాదాలను వివరించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రమాదాలు నిర్లక్ష్యం, అశ్రద్ధ, అలసత్వం వల్లనే జరుగుతాయని, ప్రతీ ఒక్కరూ రక్షణ చర్యలను తప్పక పాటించాలని సూచించారు. ప్రమాదాల రహిత సింగరేణిగా మార్చడంలో ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. సమావేశంలో జిఎం రక్షణ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య, టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, నాయకులు బాణ ఆకర్, రవి కుమార్, తిరుపతి, ఎస్.రాములు, ఇ.క్రిష్ణ, ఆంజనేయులు హెచ్ఎంఎస్, సిఐటియు, ఎఐటియుసి నాయులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# రానున్న రోజుల్లో 100 కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులు ప్రారంభం

**- వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు**

**- 11 వార్డులో కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**వేములవాడ, ప్రభాతవార్త :** రానున రోజుల్లో వేములవాడ పట్టణంలో 100 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు వేములవాడ శాసన సభ్యుడు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత ం పేదలకు వారి ఇంటి ముందు కంటి పరీక్షలు నిర్వహించడం గొప్ప కార్యక్రమమని 800 కోట్ల రూపాయల ఖర్చుతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ప్రజలు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేములవాడ నియోజకవర్గంలోని దాదాపు 3 వేల మంది పిల్లలకు టాబ్లెట్( మినీ కంప్యూటర్)లను పంపిణీ చేసే కార్యక్రమం త్వరలో ఉందన్నారు. ఇల్లులేని పేదలకు డబుల్ బెడ్‌రూం, జాగా ఉన్నవారికి 3 లక్షలు ఇచ్చే కార్యక్రమం అసెంబ్లీ సమావేశాల అనంతరం ప్రారంభం కాబోతుందన్నారు. నిజమైన పేదలకు అధికారుల సహకారంతో అత్యంత పారదర్శకంగా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో 1600 ఇండ్లు అవసరం ఉన్నాయని మొదటి విడతలో 800 మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. స్టేడియం, సినారె భవనాలు త్వరలో టెండర్లు పిలిచి ప్రారంభిస్తామన్నారు. బద్దిపోచమ్మ దేవాలయం కొరకు చుట్టుపక్కల ఉన్న స్థల సేకరణ కొరకు 18 కోట్లు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి స్థల సేకరణ చేయడం జరిగిందని, అక్కడ గొప్పగా 15 కోట్ల రూపాయలతో బోనాల మండపం కట్టబోతున్నామని, ఆ బోనాల మంటపంలో ఒక మహిళ బోనం ఎత్తుకొని అన్ని సౌకర్యాలతో అమ్మవారిని దర్శనం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు. దేవాలయం గుడిచెరువులో కోల్పోయిన వారికి కూడా 30 ఎకరాలకు 30 కోట్లు ఇచ్చామని అభివృద్ధిలో ఎవరికీ నష్టం కలగకూడదనే ముఖ్య ఉద్దేశ్యంతో పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ మధు రాజేందర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# జయవరం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

**- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు**



**వేములవాడ, ప్రభాతవార్త :** జయవరం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ మండలం జయవరం గ్రామంలో ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రమేష్‌బాబు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జయవరం గ్రామం చిన్న గ్రామమైనా 6 కోట్లతో బ్రిడ్జి వేసుకున్నామని చిన్న చిన్న పనులు కొన్ని కావాల్సి ఉందని అన్నింటిని పూర్తి చేసుకుందామన్నారు. వాటర్ ప్లాంట్ మంజూరు అయ్యిందని, అలాగే యువతీ యువకులకు జిమ్ కూడా మంజూరు చేస్తున్నామని, గ్రామానికి కావలసిన అన్ని రోడ్లు మంజూరు కొరకు ప్రపోజల్స్ పంపామని త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. అలాగే అన్ని కుల సంఘాలు కలిసి ఒక మంచి ఫంక్షన్ హాల్‌లాంటి నిర్మాణం చేసుకుంటే నిధులు తప్పకుండా మంజూరు చేస్తామన్నారు. రాబోయే 3 మాసాల్లో మల్కపేట రిజర్వాయర్ పూర్తవుతుందని అక్కడి నుండి నిమ్మపల్లికి లిఫ్ట్ వేసుకున్నామని అప్పుడు మన మూలవాగు జీవనదిగా మారబోతున్నదని ఈ అద్భుతమైన దృశ్యం మన కళ్ళముందు అతి త్వరలో ఆవిష్కారం కాబోతుందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు త్వరలో రాబోతున్నాయని అత్యంత పేదలకు మొదటి విడతలో మంజూరు చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా టీచర్ల బదిలీ, పదోన్నతులను చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి...

**- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీచర్ల బదిలీ, పదోన్నతుల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, అవినీతికి తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌లను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, విద్యా శాఖ డైరెక్టర్ శ్రీ దేవసేన, రాష్ట్ర విద్యా శాఖ మౌలిక వసతుల కల్పన సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డితో కలిసి టీచర్ల బదిలీ పదోన్నతుల ప్రక్రియ, మన ఊరు మన బడి మోడల్ పాఠశాలల అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు సిఎం ఆదేశాలతో టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా అవినీతికి తావు లేకుండా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి




వాకాటి కరుణ మాట్లాడుతూ టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. వీడియో సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసిన 28 మోడల్ మన ఊరు మన బడి పాఠశాలల్లో 21 పాఠశాలల పనులు సంపూర్ణంగా పూర్తి చేశామని, 7 పాఠశాలల్లో ఎన్‌ఆర్‌ఈజిఎస్ పనులు సంపూర్ణంగా పూర్తి చేశామని, 7 పాఠశాలల్లో ఎన్‌ఆర్‌ఈజిఎస్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో టీచర్ల బదిలీలు, పదోన్నతుల కోసం సీనియారిటీ జాబితా, ఖాళీల జాబితాను సమర్పించాలని, సదరు జాబితాను జిల్లా వెబ్ సైట్‌లో కూడా పొందుపరచడం జరిగిందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, ఈఈఆర్‌అండ్‌బి నరసింహా చారి, మండల విద్యా శాఖ అధికారులు తదితరులున్నారు.




# తెలంగాణ అభివృద్ధే సిఎం కేసీఆర్ లక్ష్యం

**- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**- మంత్రి కొప్పుల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో - చేరిన పలు పార్టీల కార్యకర్తలు**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామం నుండి పలు పార్టీల నుండి కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై శుక్రవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధే సిఎం కెసిఆర్ లక్ష్యమని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రాంత, కుల, మతాలకతీతంగా జరుగుతున్నాయని, బిఆర్ఎస్ పార్టీతో తెలంగాణ రాష్ట్రం కొత్త వైభవాన్ని రూపుదిద్దుకుంటుందని, ఇతర రాష్ట్రాలు తెలంగాణ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నాయని అన్నారు. అనంతరం మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి రూ. 5 లక్షల నిధుల ప్రొసిడింగ్ సంఘం అధ్యక్షులు పొతంశెట్టి శంకరయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య, మాజీ సర్పంచ్ కమలాకర్‌రావు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుసార్తి అశోక్, గ్రామ ముఖ్య నాయకులు గుడ్ల రాజేశం, గుడ్ల ప్రశాంత్, పోరెడ్డి జైపాల్‌రెడ్డి, కొత్త రామన్న, పాదం చిన్న లక్ష్మణ్, పలువురు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా

# టిబిజికెఎస్ ఆవిర్భావం

**- ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త** సింగరేణి కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా టిబిజికెఎస్ ఆవిర్భావం జరిగిందని ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. టిబిజికెఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ 2 యూనియన్ కార్యాలయంలో యూనియన్ జెండాను శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసిన తరువాత పార్టీ బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రజల ఆకాంక్షతో కార్మికుల సమస్యల పరిష్కారానికి స్వర్గీయ జయశంకర్ సార్ చేతుల మీదుగా టిబిజికెఎస్ సంఘాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. 2003లో సంఘం ఆవిర్భవించిన తరువాత సింగరేణిలో అనేక హక్కులను టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా సాధించిందని అన్నారు. జయశంకర్ సార్ ఆలోచన విధానానికి అనుగుణంగా వారి స్ఫూర్తి, ఆశయాలు నెరవేరే విధంగా ప్రస్తుత యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, ఐ.సత్యం, బాణాకర్, దశరథం గౌడ్, కొంగర రవీందర్, మల్లికార్జున్, ముస్కుల అనిల్ రెడ్డి, బేతి చంద్రయ్య, పుట్ట చంద్రమౌళి తదితరులున్నారు.

అదేవిధంగా ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 కృషి భవన్, బేస్ వర్క్ షాప్‌లలో నిర్వహించిన వేడుకలకు బిఆర్ఎస్ నాయకురాలు, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ టిబిజికెఎస్ ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తి చేసుకొని 21వ వసంతంలోకి అడుగు పెడుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కొత్త సత్యనారాయణ రెడ్డి, కొంగర రవీందర్, సిరంగి శ్రీనివాస్, జగన్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, ఎల్కలపల్లి సదయ్య, ఎస్.రాములు తదితరులున్నారు.



# ప్రజలను దోచుకోవడంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఎజెండా ఒక్కటే

## - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర 3500 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా భారత్ జోడో క్యాలెండర్‌ను ఆవిష్కరించి, ఇంటింటికి రాహుల్‌గాంధీ సందేశం కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దోచుకున్నది చాలక ఇప్పుడు దేశం వైపా అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్మును దోచుకుంటూ ప్రభుత్వ ఆస్తులు అమ్ముతూ ఫ్యామిలీ, పార్టీలను పెంచి పోషించుకోవడానికే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలంటూ ఫైర్ అయ్యారు. మేనిఫెస్టోలో పెట్టిన పథకాలు అమలు లేవు కానీ దేశానికి దిశా నిర్దేశం చేయడానికి బిఆర్ఎస్ అంటూ ప్రశ్నించారు. ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలతో పాలకులకు లబ్ది తప్ప మరేమి లేదు అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ రాహుల్ గాంధీ జోడో యాత్ర విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత హయాంలో చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల 6వ తేదీ నుండి రేవంత్‌రెడ్డి చేపట్టబోయే హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త విజయవంతం చేయాలన్నారు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, పట్టణ అధ్యక్షులు నరసింగం, మాజీ సర్పంచ్ అసాని సత్యనారాయణరెడ్డి, కటకం రాజశేఖర్, గుగ్గిళ్ళ శ్రీకాంత్, కొత్త రవి, మునిగల రాజు, భరత్, ఆరెపల్లి బాలు, ప్రతాపరెడ్డి, ముక్క శ్రీనివాస్, పయ్యావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పదవికి కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలి

## - బిజెపి మండల అధ్యక్షుడు సురువు వెంకట్



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండల బిజెపి అధ్యక్షుడు సురువు వెంకట్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు సురువు వెంకట్ మాట్లాడుతూ 74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవ వేడుకలను జరపకపోవడం అవమానకరమని అన్నారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతుందని మండిపడ్డారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి పదవికి కేసీఆర్ అనర్హుడని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ రాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు కోలా ఆంజనేయులు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు కాళీ చరణ్, బీజేవైఎం నాయకులు ప్రకాష్, నిఖిల్, లింగమూర్తి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఊరేగిన శ్రీ రేణుక ఎల్లమ్మ



## - అమ్మవారికి ప్రత్యేక పూజలు

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం బండపల్లి-కిష్టంపేట గ్రామాల్లో ఈ నెల 29వ తేదీ నుండి శ్రీరేణుక ఎల్లమ్మ సిద్దోగం కార్యక్రమం జరుగుతుండగా ఉత్సవాల్లో భాగంగా ఎల ల్లమ్మ ఉత్సవమూర్తులను గడ పవనాన్ని గ్రామంలో ఊరేగించారు. ఆదివారం నుండి సిద్దోగం జరగనున్న నేపథ్యంలో ఆనవాయితీ ప్రకారం ఎల్లమ్మ తల్లిని డప్పు చప్పుళ్లతో గ్రామంలో ఊరేగించారు. ఎల్లమ మ్మ తల్లిని గ్రామంలో నంద కాడికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అలాగే బండపల్లి గ్రామంలో కూడా శ్రీరేణుక ఎల్లమ్మ తల్లిని గడపవనంతో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొండ లక్ష్మణ్‌గౌడ్, నాయకులు కాసారపు గంగాధర్‌గౌడ్, బొడిగె కాశీనాథం, వంగ ఎల్లయ్య, బైరగోని శ్రీనివాస్, గోపి, తిరుపతి, తాళ్ల కాశీనాథం, బుర్ర శంకర్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, కాసారపు రాములు, వికృతి ఎల్లయ్య, పల్లి రవిగౌడ్, రాములు, ప్రశాంత్, శ్రావణ్, కొండ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు వినతిపత్రం



**చందుర్తి, ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి కేసీఆర్ గణతంత్ర వేడుకలకు దూరంగా ఉండడం పట్ల చందుర్తి మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గణతంత్ర వేడుకలను జరపకుండా అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం నియంత పాలనకు నిదర్శనమన్నారు. గణతంత్ర వేడుకల్లో పాల్గొనని ఈ ముఖ్యమంత్రికి పరిపాలన చేసే హక్కు లేదని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, సిర్రం తిరుపతి, హన్మయ్యచారి, చింతకుంట గంగాధర్, పెరుక గంగరాజు, లక్కర్సు శశికుమార్, గడికొప్పుల జీవన్, మహేందర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, మోతుకుపల్లి మధు, మేడిశెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, మంత్రి కేటిఆర్ పీఎస్ శ్రీనివాస్ మండలంలో గతంలో చేసిన చేపడుతున్న, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మండల ప్రజాప్రతినిధులతో అంతర్గత సమీక్షా సమావేశం నిర్వహించారు. భవిష్యత్‌లో గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై నివేదికలు తీసుకున్నారు, కాగా అభివృద్ధి పనులు చేసి నెలలు గడుస్తున్నా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్ళాలని పలువురు ప్రజాప్రతినిధులు పీఎస్ ముందు మొరపెట్టుకున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ విజయరామారావు, మండల కోఆప్షన్ సభ్యులు శాదుల్ హుస్సేన్, మాజీ కోఆప్షన్ సభ్యులు సర్వర్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మండల, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన బిజెపి శ్రేణులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలను నిర్వహించకపోవడాన్ని నిరసిస్తూ ముస్తాబాద్ మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కార్తీక్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర వేడుకల విషయంలో కేంద్ర ప్రభుత్వం గైడ్‌లైన్స్ అమలు చేయలేదని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో చివరకి గణతంత్ర దినోత్సవం జరుపుకోవాలంటే కోర్టు మెట్లెక్కాల్సిన పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, ప్రభుత్వాన్ని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో రాష్ట్రాన్ని సాధించుకొని ముఖ్యంత్రి అయ్యాక అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలుచేసి కాపాడడంలో కీలకంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వమే రాజ్యాంగాన్ని సరిగా అమలు చేయటం లేదని ఆరోపిస్తూ కనీసం ఢిల్లీలో జరిగిన పెరేడ్‌కి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర శకటాన్ని కూడా పంపకపోవడం దారుణమని కార్తీక్‌రెడ్డి అన్నారు. జిల్లా దళిత నాయకుడు మీసం శంకర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు పరేడ్ గ్రౌండ్‌లో జరుపకపోవడం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌ను అవమానించడమే అని ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసి తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఉపాధ్యక్షుడు ఎదునూరి గోపి, పట్టణ అధ్యక్షుడు మెంగని మహేందర్, జిల్లా దళిత నాయకుడు మీసం శంకర్, ఓరుగంటి సత్యం, బీజేవైఎం మండల అధ్యక్షుడు కుడుకల జనార్దన్, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లు పెంచే వరకు బీఎస్పీ పోరాటం


## - మండల బిఎస్పీ అధ్యక్షుడు గుండు ప్రేమ్ కుమార్

**తంగళపల్లి, ప్రభాతవార్త**

బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ కోటి సంతకాల మహోద్యమంలో భాగంగా తంగళపల్లి మండల కేంద్రంలో బీఎస్పీ నాయకులు శుక్రవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు ప్రేమ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ఏళ్లుగా బీసీలకు అన్యాయం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. జనాభాకనుగుణంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. 52 శాతం ఉన్న బీసీలకు 75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా 27 శాతం రిజర్వేషన్లు అంటూ ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎన్నో పోరాటాలు జరుగుతున్న కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజల సొమ్ముతో కుటుంబ సమగ్ర సర్వే చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని బయట పెట్టకపోవడాన్ని తప్పుబట్టారు. బీసీలకు సంపూర్ణ న్యాయం జరగాలంటే జనాభా దామాషా ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, యాదగిరి, రాజు, కిషన్, నరేష్, వంశీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో టెక్నాలజీతో పోటీపడి ఒత్తిడిలను జయించాలి

**వేములవాడ, ప్రభాతవార్త :**



పిల్లలు చదువుల విషయంలో ఒత్తిడిలకు గురికాకుండా మారుతున్న పోటీ ప్రపంచంలో టెక్నాలజీతో పోటీపడి ఒత్తిడులను జయించి అన్ని రంగాల్లో ముందుండాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీలో పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించగా వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్, హంసిని డిజి హైస్కూల్, శ్రీసరస్వతి శిశుమందిర్ స్కూలలో డిజిటల్ స్క్రీన్ ద్వారా కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు మోడీ విద్యార్థులతో చర్చించిన అంశాలను లైవ్ ప్రోగ్రాంలో తిలకించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, నాయకులు అన్నారం శ్రీనివాస్, పిన్నింటి హన్మాండ్లు, గుడిసె మనోజ్, వివేక్‌రెడ్డి, రామతీర్థపు హరీష్, నామాల శేఖర్, సగ్గు రాహుల్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదు

**-- క్రమశిక్షణకు మారుపేరు బిఆర్ఎస్ పార్టీ**

**-- బిఆర్ఎస్ నాయకులు పర్లపల్లి రమేష్**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ నేత బల్మూరి వెంకట్‌కు, తీన్మార్ మల్లన్నకు లేదని హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు పర్లపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి గవర్నర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, కౌశిక్ రెడ్డి మాట్లాడింది తెలంగాణ యాసలో మాత్రమే అని, కొంత మంది కావాలని దానిని రాజకీయం చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, ఎమ్మెల్సీని విమర్శిస్తే సహించేంది లేదని ఆయన అన్నారు. మహిళల పట్ల ఎంతో గౌరవం ఉందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎప్పుడు కూడా మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయాలని చూడరని బుధవారం మీడియా సమావేశంలో కౌశిక్ రెడ్డి మాట్లా డుతూ... శాసన సభలో శాసన మండలిలో ఆమోదం పొందిన ఎన్నో బిల్లులను గవర్నర్ కావాలని ఆ బిల్లులను తన వద్ద ఉంచుకుని అభివృద్ధికి ఆటంకంగా వ్యవహరిస్తున్నారని మాట్లాడారు. ఈ వ్యాఖ్య బూత్ పదం కాదని తెలంగాణ యాసలో భాషలో మాట్లాడేటప్పుడు ఇలాంటి పదాలు వస్తాయని, చిన్న విషయాన్ని భూతద్ధంలో చూపెట్టి ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నా యని ఆయన తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రజల కోసం పరితపించే పార్టీ అని, అలాంటిది క్రమశిక్షణ అనేది మరోకరు నేర్పాల్సిన అవసరం లేదని మా నాయకుడు మాకు అన్ని విధాల సంస్కారం నేర్పినాడని అన్నారు. కౌశిక్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

## కంటి వెలుగు క్యాంప్‌ను సందర్శించిన టిబి ప్రోగ్రాం అధికారి

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు క్యాంప్‌ను శుక్రవారం టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ సందర్శించారు. కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కంటి వెలుగు శిబిరంలో ముత్తారం మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో క్యాంప్ స్పెషల్ డాక్టర్ కొట్టె కుమార్, మండల వైద్యాధికారి అమరేందర్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి కుమార్ తదితరులున్నారు.

## ఉత్తమ సేవా పథకం అందుకున్న ట్రాఫిక్ ఎస్ఐ

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలకు గాను రామగుండం కమీష నరేట్ పరిధిలోని పెద్దపల్లిలో ట్రాఫిక్ విభాగంలో ఎస్ఐగా పని చేస్తున్న దత్తు ప్రసాద్ శర్మ, పెద్దపల్లి టౌన్‌లో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రవీందర్ రావులు రామగుండం డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా సేవా పథకాలు అందుకున్నారు. దీంతో తోటి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజలు చల్లంగా ఉండేలా తాజోద్దిన్ బాబా ఆశీర్వదించాలి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం నియోజక వర్గ ప్రజలు చల్లంగా ఉండేలా తాజోద్దిన్ బాబా ఆశీర్వ దించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వేడుకున్నారు. తాజోద్దిన్ బాబా జన్మదిన వేడుకల సందర్భంగా సప్తగిరి కాలనీ, రమేష్ నగర్‌లోని దర్గాలను మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ రాజ్‌ఠాకూర్ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చాదర్ కప్పి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లేలా దీవించాలని తాజోద్దిన్ బాబాను ఆయన వేడుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ అధ్యక్షురాలు గాదం విజయానంద్, సమ్మెట స్వప్న, మైనారిటీ సెల్ అధ్యక్షుడు నజీమోద్దిన్ తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పీ చైర్మన్

*ముత్తారం, ప్రభాతవార్త.*

ముత్తారం మండల కేంద్రంలోని శ్రీ వెంకట లక్ష్మి గార్డెన్‌లో స్వాతి శివప్రసాద్ గౌడ్ వివాహ వేడుకల్లో శుక్రవారం పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట



మధూకర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అలాగే లక్కారం గ్రామంలో వీరగోని స్వరూప సారయ్య కుమార్తె సుస్మిత మహేష్‌ల వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, బిఆర్ఎస్ నాయకులు బర్ల ప్రవీణ్ తదితరులున్నారు.

## హెచ్ఎంఎస్ రామగుండం రీజియన్ వైస్ ప్రెసిడెంట్‌గా తోట వేణు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*





సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) రామగుండం రీజియన్ వైస్ ప్రెసిడెంట్‌గా తోట వేణు, కార్యదర్శిగా బండారి రాజలింగులు ఎన్నికయ్యారు. శుక్రవారం గోదావరిఖనిలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ పాల్గొన్నారు. హెచ్ఎంఎస్‌లో గత మూడు సంవత్సరాలుగా సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాడుతున్న తోట వేణును రామగుండం పరిధిలోని అన్ని కమిటీలకు చీఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జాయింట్ సెక్రటరీగా సత్యనారాయణ, తూడి రామస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఆరె మల్లేష్, రంగు అంజి, సంగి రవిలను నియమించినట్లు తెలిపారు. వీరి నియామకం పట్ల సింగరేణి యువ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.




## నూతనంగా నిర్మిస్తున్న సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**- గుడిలో నూతనంగా దర్వాజల ఏర్పాటుకు ముహూర్త ఏర్పాటు కార్యక్రమం**

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం దూలం రమేష్ సిద్ధాంతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడికి దర్వాజల ఏర్పాటు చేసే ముహూర్త కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులతోపాటు గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన ఆలయంలో దర్వాజలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ సముద్రాల రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పెట్టెం నారాయణ, పెట్టెం లింగయ్య, అల్లం లక్ష్మిరాజం, తీర్థాల మల్లయ్య, కెక్కర్ల శ్రీనివాస్‌తోపాటు మాజీ సర్పంచ్ తీర్థాల లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, గ్రామస్తులు బగ్గని శ్రీనివాస్, సత్యనారాయణ, తన్నీరు రాజేశం, కోట సారయ్య తదితరులున్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పై చర్యలు తీసుకోవాలి

**-- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

*వీణవంక, ప్రభాత వార్త:*



రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై ఇటీవల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం మండల బిజెపి అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నేతలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం మండల కేంద్రంలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్, సురేందర్ రెడ్డి, సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్, ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి చేపూరి రాజు, బూత్ అధ్యక్షులు ప్రశాంత్ పటేల్, అనిల్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, రాజు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ హజ్రత్ తాజోద్దిన్ బాబా జన్మదిన వేడుకలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గోదావరిఖనిలో శ్రీ హజ్రత్ తాజోద్దిన్ బాబా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మందిరం నిర్వహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తా నుంచి సందల్ గ్రంథం ఊరేగింపును నిర్వహించారు. లక్ష్మినగర్ నుంచి కల్యాణ్‌నగర్, రమేష్ నగర్ మీదుగా కాకతీయ నగర్‌లోని బాబా మందిరం వరకు ఊరేగింపును కొనసాగించారు. కుల మతాలకు అతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బాబా మందిరంలో సాయంత్రం 6గంటలకు ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని బాబాను దర్శించుకున్నారు. రామగుండం ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. కాగా నేడు కూల్ పుణ్యా హవచనం, అన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వహకులు నారదాసు సతీష్ రావు కోరారు.

## మండల బుద్ధ కమిటి ఎన్నిక

బెజ్జూర్,(ప్రభాతవార్త) :



మండల కేంద్రంలోని బుద్ధ విహార్ వద్ద శుక్రవారం బుద్ధ మండల కమిటిని తాలుకా అధ్యక్షుడు బసర్కర్ విశ్వనాథ్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కమిటిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తాళ్ల రామయ్య, అధ్యక్షులుగా కుమ్మరి పోషన్న, ఉపాధ్యాక్షులుగా కుమ్మరి భీమయ్య, జాడి లక్ష్మణ్, జాడి దిగంబర్, దుర్గం నారాయణ, ప్రధాన కార్యదర్శిగా కామెర వెంకటి, కోశాధికారిగా నారాయణ, ప్రధాన కార్యదర్శిగా కామెర వెంకటి, కోశాధికారిగా లింగాల శంకరయ్య, సంయుక్త కార్యదర్శులుగా దుర్గయ్య, తిరుపతి, రాందాస్, ఎల్లయ్య, ప్రచార కార్యదర్శులుగా లింగయ్య, ప్రేమ్‌కుమార్, తిరుపతి,ప్రేమ్‌సాగర్‌తో పాటు పది మంది సలహాదారులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా ప్రధాన కార్యదర్శి దుర్గం శ్యామ్ రావు, తాలూకా ఉపాధ్యాక్షులు దుర్గం దేవాజి, శంకర్, మల్లయ్య పాల్గొన్నారు.

## పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని వీక్షించిన డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

కాగజ్‌నగర్,(ప్రభాతవార్త) :



కాగజ్‌నగర్‌లోని వివిధ పాఠశాలల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ పరీక్ష పే చర్చ కార్యక్రమంలో కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపక అధ్యక్షుడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ కాంపిటీషన్ విజేతలకు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌ను శాంతినికేతన్ స్కూల్ యాజమాన్యం సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అత్యంత సూక్ష్మ దృష్టితో ఆలోచించి పిల్ల భవిష్యత్తును నిర్మించడానికి దేశ ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేశారన్నారు. సొసైటి సభ్యులు ఠాగూర్ విజయ్‌సింగ్, తుమ్మెద భాస్కర్, సమీర్ గుప్త, అమిత్ బిశ్వాస్, ప్రసన్న జిత్‌కార్, మృదిల్ చౌదరి, అరుణ్‌లోయ, మండడి సుధాకర్, మల్లేష్, కార్తిక్, పార్వతి శంకర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం

బెజ్జూర్,(ప్రభాతవార్త) :



బెజ్జూర్ మండలంలోని సోమిని గ్రామంలో శుక్రవారం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా ఏడీఏరాజుల నాయుడు ఆధ్వర్యంలో చిరుధాన్యాల పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. చిరుధాన్యాలలో మన శరీరానికి అవసరమైన పోషకాలు, కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్, ఫైబర్,సాల్ట్స్,మినరల్స్, విటమిన్ బి12, బి6 వంటి పోషకాలు మెండుగా ఉంటాయని వారన్నారు. మాంసాహారంతో పోలిస్తే చిరుధాన్యాల్లో ప్రోటీన్లే, ఐరన్ ఎక్కువగా ఉంటాయని, మహిళలు చిరుధాన్యాలను వారి డైట్‌లో చేర్చుకుంటే రక్తహీనత సమస్య పరిష్కారం అవుతుందని దీనిలో పుష్కలంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియ సమస్యలను దూరం చేస్తుందని,బరువు తగ్గేందుకు సహాయపడతాయని రోజు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఎముకలు దృఢంగా, ఉండే సమస్యలు, క్యాన్సర్ రావని ఏడీఏ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలాది శారద, ఎంపిటిసి ఆత్రం సాయన్న, ఉప సర్పంచ్ దుర్గం శంకర్, పంద్రం భిక్షమయ్య, లింగాల శంకరయ్య, ఏఈఓ శ్రీధర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

కెరమెరి,(ప్రభాతవార్త) :



మండలంలోని నిషాని గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కును జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నిషాని గ్రామంలో నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్ ప్రారంభించాలని, అదే విధంగా గ్రామంలోని హనుమాన్ ఆలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, బీటీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందిస్తు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

కాగజ్‌నగర్‌టౌన్,(ప్రభాతవార్త) :



కాగజ్‌నగర్ పట్టణంలోని పలు వార్డుల్లో శుక్రవారం కౌన్సిలర్లు పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ. 3,80,000 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అందించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నారని పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సునీల్, ఎల్లేష్, జైచందర్, మధన్, శివ, నాయకులు వలమాల రాము, వసీం, హాజి, సుభాన్, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక 2023 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

సిర్పూర్(టి),(ప్రభాతవార్త) :



సిర్పూర్(టి) మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వార్త దినపత్రిక 2023 నూతన క్యాలెండర్‌ను కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, కౌటాల సీఐ బుద్దె స్వామి,సిర్పూర్(టి) ఎస్ఐ దీకొండ రమేష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ తప్పులు జగరకుండా చూసుకుంటూ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రజల కష్టాలు వారి కష్టాలుగా భావించి ఎన్నో కష్టాలను తీరుస్తున్న వారు జర్నలిస్టులని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా దినపత్రికలు పనిచేస్తు పథకాల ఫలాలను ప్రజలకు అందించడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, తులసిదాస్, ధనుంజయ్, సంతోష్, రవీందర్,సుమన్, కబీర్, కృష్ణ పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక

బెజ్జూర్,(ప్రభాతవార్త) :

మండలంలోని కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు సీనియర్ ఇన్స్పెక్టర్/ ఎన్నికల అధికారి వి. మునేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. అధ్యక్షునిగా చిలుక మల్లేష్, ఉపాధ్యాక్షుడిగా ఎటకారి భీమేష్, కార్యదర్శిగా బొగ్గుల సురేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు భీమేష్, రాజేష్, మల్లేష్, రమేష్, శ్రీనివాస్, వెంకటేష్, సురేష్ పాల్గొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## ఉత్తమ వైద్యాధికారిగా రోంపల్లి వైద్యాధికారి హర్షవర్ధన్

తిర్యాని,(ప్రభాతవార్త):



తిర్యాని మండలంలోని రోంపల్లి వైద్యాధికారి హర్షవర్ధన్ ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు లభించింది.ఈ మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఊట్నూరు ఐటిడిఏ పివో వరుణ్ రెడ్డి హర్షవర్ధన్‌కు ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి హర్షవర్ధన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందించినందుకు గాను తమను ఉత్తమ వైద్యాధికారిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.తాను ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ఇదే స్ఫూర్తిగా గిరిజన ప్రాంతాల్లో మరింత వైద్యసేవలను అందిస్తామన్నారు.కాగా రోంపల్లి వైద్యాధికారి హర్షవర్ధన్ తిర్యాని మండలానికి చెందిన కావడంతో ఉత్తమ అవార్డు లభించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ట్యూషన్ ఫీజు చెల్లింపుకు గడువు పెంపు

కాగజ్‌నగర్‌రూరల్,(ప్రభాతవార్త) :

అంబేద్కర్ ఓపెనియూనివర్సిటీలో అడ్మిషన్లు తీసుకున్న 2,3వ సంవత్సరం చదువుతున్న రెగ్యులర్ డిగ్రీ విద్యార్థులు రూ. 500 ఫైన్‌తో ట్యూషన్ ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించేందుకు యూనివర్సిటీ ఫిబ్రవరి 6 వరకు గడువును పొడగించినట్లు కాగజ్‌నగర్ ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ తూదూరు దత్తాత్రేయ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటికి సంబంధించిన పరీక్షలు ఫిబ్రవరి నెలలో ఉంటాయని ట్యూషన్ ఫీజు చెల్లించని విద్యార్థులకు పరీక్ష రాసే అవకాశం ఉండదని, విద్యార్థులు గమనించి గడువులోగా ట్యూషన్ ఫీజు చెల్లించాలని సూచించారు. ఇతర వివరాల కోసం 9866398678 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## దాబా గ్రామ పంచాయతీని సందర్శించిన జడ్పీసీఈఓ

వాంకిడి,(ప్రభాతవార్త) :



మండలంలోఇన దాబా గ్రామ పంచాయతీని జడ్పీసీఈఓ రత్నకుమారి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా దాబా గ్రామ పంచాయతీని ఉమెన్ ఫ్రెండ్లీ (మహిళా స్నేహపూర్వక) గ్రామ పంచాయతీగా ఎంపిక చేసినట్లు తెలిపారు. తదనుగుణంగా గ్రామ పంచాయతీలో మహిళా స్నేహపూర్వక గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుటకు చర్యలు తీసుకోవాల్సిన చర్యలపై, మహిళ సాధికారతకు సంబంధించిన ప్రణాళికను గ్రామసభ ద్వారా గ్రామస్థుల భాగస్వామ్యంతో తయారు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. జడ్పీసీఈఓ వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిఓ శివకుమార్, దాబా పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

## విద్యుత్ బకాయిలు చెల్లించాలి

జైనూర్,(ప్రభాతవార్త) :

విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బకాయిలను చెల్లించాలని విద్యుత్ శాఖ డీఈ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జైనూర్ గ్రామంలో సుమారు రెండు కోట్ల విద్యుత్ బిల్లుల బకాయి ఉందని, వినియోగదారులు విషయం గమనించి వెంటనే బకాయిలు చెల్లించాలన్నారు. ఈ నెల 30 డివిజన్ నుండి విద్యుత్ బకాయిల వసూలు కోసం ప్రత్యేక బృందం వస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ పాత బిల్లులు చెల్లించకపోతే శాఖ పరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు.

# బంగారు తెలంగాణ చేయడమే మా లక్ష్యం

**-ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**



ఆదిలాబాద్, ప్రభాతవార్త:
బంగారు తెలంగాణ చేయడమే మా లక్ష్యమని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. మండలంలోని ఉండం గ్రామంలో రూ.10 లక్షలతో సుంకిడి గ్రామంలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్ననాళ్లు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఢోకా లేదన్నారు. అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తూ తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పొచ్చుబాయి, నర్సిములు, మహేందర్ యాదవ్, కన్వీనర్ వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్, ఝరి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, అబ్దుల్లా సునీతా రెడ్డి, ప్రకాష్ గంగాధర్, జావిద్, మహేశ్, రాజేశ్వర్, గడుగు పొచ్చనన, గజానంద్, రామ్‌కిషన్, రాంబాబు, పల్లవి, సంతోష్, వెంకట్‌రెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్, రాజ శేఖర్, మున్న పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## అవార్డు అందుకున్న ఎఫ్ఆర్ఓ గణేష్

నేరడిగొండ, ప్రభాతవార్త:




మండల కేంద్రంలో ఫారెస్ట్ బెస్ట్ ఆఫీసర్ అవార్డ్‌ను గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందుకున్నారు.ఎఫ్ఆర్ఓ గణేష్ ఈ అవార్డును సీఎఫ్ఓ ఆదిలాబాద్ చేతుల మీదుగా తీసుకున్నారు. ఎఫ్ఎస్ఓ ధన్‌సింగ్, ఎఫ్ఎస్ఓ మోహపత్‌రావు, ఎఫ్‌బీఓ రాజేందర్ అధికారులు ఎఫ్‌డీఓ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఎఫ్‌బీఓ బీమ్‌జీ నాయక్ డీఎఫ్ఓ ఆదిలాబాద్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. అంతేకాకుండా డ్రైవర్ రైస్, వాచర్ అనిల్ కూడ ఎఫ్‌డీఓ చేతుల మీదుగా అవార్డు ఆందుకోవడం జరిగింది. అధికారులు ఎంతో బాగా పని చేయాలని, మరింత మంచి పేరు తెచ్చుకోవాలని, అడవులను రక్షిస్తూ మరి ఇంకెన్నో అవార్డులు తీసుకోవాలనిపై అధికారులు చెప్పారు.

## అమెరికా టూ ఆదిలాబాద్...

**-అరుదైన పక్షి...తలమడుగులో**

**పల్సి(బి) అడవుల్లో**





ఆదిలాబాద్, ప్రభాతవార్త:
మండలంలోని ఆదివాసీ గ్రామం పల్సి(బి) అడవి ప్రాంతంలో అరుదైన పక్షి వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ కెమెరాలో భద్రంగా బంధించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ పక్షి పేరు నార్థర్న్ పింటైల్స్, ఇవి చాకలెట్,రెక్కలపై నలుపు, తెలుపు రంఉలు ఉండి తోక పొడుగా కలిగి ఉంటుంది. ఇవి నార్త్ అమెరికా నుంచి శీతా కాలంలో వలసలో భాగంగా ఇడియాకు వలస వస్తుంటాయి. వలసలో భాగంగానే ఆదిలాబాద్ జిల్లా లోని ఆదివాసీ గ్రామమైన గిరిజన గ్రామ శివారులో అడవి ప్రాంతాల్లో ఉన్న చెరువులో జంటలుగా తిరుగుతున్న సమయంలో ఈ చిత్రం లభించింది. ఇవి 12 నుంచి 25 ఆకుపచ్చ రంగు లో గుడ్లు పెట్టి పిల్లలను పొదుగుతుంటాయి. ఇవి జంటలు జంటలుగా తిరుగుతుంటాయి. నీటిలో ఉండే నాచును ఆహారంగా తీసుకుంటాయి. ఇవి కళ్లతో చూసేటప్పుడు ఎంతో ఆనందంగా కనువిందు పరుస్తూ రంగు రంగుల్లో అందమైన అనుభూతిని చూసే వాళ్లకు కలుగుతుంది.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని చెందిన ఎంద సర్పంచ్ యశోద బాయ్ ఆదిలాబాద్ మండల పోలీసు కాలనీలో నిర్మించిన నూతన గృహ ప్రవేశానికి వైస్ ఎంపీపీ దవులే బాలాజీ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తనాజీ, భీంరావు పాల్గొన్నారు.

## గురుద్వార్ ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



వచ్చే నెలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని నాందేడ్ వేదికగా నిర్వహించనున్న సీఎం కేసీఆర్ మహాసభ నేపథ్యంలో నాందేడ్‌కు వెళ్లిన ఎమ్మెల్యే జోగురామన్న మొదట మహారాష్ట్ర నాందేడ్‌లోని సిక్కుల పవిత్ర స్థలమైన గురుద్వార్‌ను ఎమ్మెల్యే జోగురామన్న దర్శించుకున్నారు. వారితో కలిసివారి ఆచారాలకు అనుగుణంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జోగురామన్న సాదరంగా ఆహ్వానించి సాంప్రదాయ పద్ధతితో ఘనంగా సన్మానించారు. అనంతరం వారితో కలిసిపోయి భోజనాలు చేశారు.

## పేపర్ అట్టలతో అద్భుతమైన హ్యాండ్ ఆర్ట్ క్రాఫ్ట్ కళాకృతి ప్రదర్శన

**-నాగోబా జాతరలో కళ ప్రదర్శన**



ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:
సాధారణ పేపర్ అట్టలతో ఉట్నూర్ గ్రామానికి చెందిన దుర్దాన ఖానం అనే యువతి హ్యాండ్ ఆర్ట్ క్రాఫ్ట్ కళాతో అద్భుతమైన రీతిలో అనేక రకాల అట,దేవుని ప్రతిమలు, రైతు నాగలి, సంగీత వాయిద్యాలు, పక్షుల బొమ్మలను తయారు చేసింది. ఆదివాసీల ఆరాధ్యదైవం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన నాగోబా జాతర సందర్భంగా ప్రత్యేకమైన స్టాల్‌ను ఏర్పాటు చేసుకొని అక్కడ హ్యాండ్ క్రాఫ్ట్‌కు సంబంధించిన వివిధ కళాకృతులను ప్రదర్శించారు. ఈసందర్భంగా దుర్దనా ఖానం మాట్లాడుతూ మనలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి బాహ్య ప్రపంచానికి తెలియపర్చాలని అన్నారు. చిన్నప్పటి నుంచి హ్యాండ్ క్రాఫ్ట్ కళ తనకు చాలా ఇష్టమని అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలో సన్‌షైన్ ఇంగ్లీష్ మీడియంలో స్కూల్‌లో అడ్మిషన్ స్ట్రేటివ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఏడాది నాగోబా జాతరలో వివిధ రకాల వస్తువులతో తయారు చేసిన హ్యాండ్ క్రాఫ్ట్ బొమ్మలను ప్రదర్శించడం జరిగిందన్నారు. కష్టపడే తత్వం మంచి ఆలోచన తోడైతే ఏదైనా సాధించవచ్చని తన నమ్మకమన్నారు. ప్రభుత్వం తనకు చేయూతనందించాలని పేర్కొన్నారు. అనంతరం నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాంతో పాటు పలువురు ఈ కళను చూసి దుర్దం ఖానంకు అభినందనలు తెలిపారు.

## సాంగ్వి(కె) ఎడ్ల అంగడి ప్రారంభం

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని సాంగ్వి(కె) గ్రామంలో శుక్రవారం ఎడ్ల అంగడి (సంత)ను గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. అంగడి ప్రతి శుక్రవారం ఉంటుందని తెలిపారు. ఈ సంతలో ఎద్దులు, మేకలు, ఆవులు, బర్రెలు, కూరగాయలు, పండ్లు, చేపలు, ముడి వస్తువులు, ఇతర వ్యవసాయ పని ముట్లు, బట్టలు ,పప్పులు, బియ్యం, గోధుమలు, జొన్నలు వస్తువులను లభిస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బుడుందేవ్ జాతరలో ఎంపీపీ

ఉట్నూర్, ప్రభాతవార్త:
మండలంలోని షాంపూర్ గ్రామ పంచాయతీలో బుడుందేవ్ జాతర మహాపూజకు ఎంపీపీ పంద్ర జైవంత్ రావు, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ పాల్గొని ఆదివాసీ సంప్రదాయంగా పూజ కార్యక్రమం చేశారు. ఈ పూజతో జాతర ప్రతి ఎటాలాగే ప్రారంభమవుతుందని తెలిపారు. బుడుందేవ్‌ని ఉట్నూర్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పంటలు బాగా పండి లాభంగా ఉండాలని వేడుకున్నారు. అదేవిధంగా మెస్రం వంశీయులతో ఆడిగి తెలుసుకుంటున్న శాంతియుతంగా జాతర కొనసాగించాలని మెస్రం వంశీయులతో ముచ్చటించారు. జాతర నిర్వహణ గురించి టెంపుల్ చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లిక టెంపుల్ చైర్మన్ మెస్రం నాగోరావు, జిల్లా సార్‌మేడి మెస్రం, దుర్గు పటేల్ మెస్రం వంశీ పటేల్ కటోడ 22 కితల మెస్రం వంశీయులు ప్రదాన్ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

తాంసి, ప్రభాతవార్త:
మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ చింతలపల్లి సంజీవ్‌రెడ్డి, ఉప సర్పంచ్ అందే అశోక్ 50 మంది కార్యకర్తలతో కలిసి బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి తన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు సంజీవ్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పొన్నారి గ్రామానికి చెందిన సర్పంచ్ సంజీవ్‌రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్ తన 50 మంది కార్యకర్తలతో కలిసి టీఆర్ఎస్ పార్టీలో చేయడం జరిగిందన్నారు. ఈ యొక్క కార్య క్రమంలో మండల అధ్యక్షులు మంజుల శ్రీధర్‌రెడ్డి, రైతు నాయకులు గోవర్ధన్ రెడ్డి, పార్టీ కన్వీనర్ అరుణ్ కృష్ణారెడ్డి, లింగారెడ్డి, సర్పంచ్ సంజీవ్‌రెడ్డి, ఉప ఉప సర్పంచ్ అశోక్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



# బొగ్గు ఉత్పత్తిలో రారాజు ఆర్కే6 గని

**-ఉత్పత్తిలో అన్ని గనులకు ఆదర్శం**
**-ముందస్తు ప్రణాళికలతో లక్ష్య సాధన**
**-కార్మికుల ఐక్యతతోనే ముందుకు**

నస్పూర్, ప్రభాతవార్త:



సింగరేణిలోనే బొగ్గు వెలికి తీయడంలో శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-6 గని మొదటి స్థానంలో ఉంది. గత 5 సంవత్సరాల నుండి ఆర్కే-6 గని ఉత్పత్తిలో అగ్ర స్థానంలో ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ముందుకు సాగుతుంది. ఆర్కే-6 గనిని 1975లో ప్రారంభించారు. అప్పటి నుంచి ఉత్పత్తి సాధించడంలో ముందు వరుసలో ఉంటుంది. ప్రస్తుతం 1100 మంది కార్మికులు, 06 ఎస్‌డిఎల్ యంత్రాలతో బొగ్గును వెలికి తీస్తున్నారు. కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తి కోసం కలిసి కట్టుగా ఒకరికొకరు సహాయ, సహకారాలతో ముందుకు సాగడంతోనే లక్ష్యాన్ని సాధిస్తున్నారని, ఏరియాలోని అన్ని గనులు ఆర్కే-6 గని కార్మికులను ఆదర్శంగా తీసుకొని రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అధికారులు కోరుతున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 63 రోజుల ముందుగా నిర్దేశిత లక్ష్యాన్ని సాధించడంతో పాటు 121 శాతం ఉత్పత్తి, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 6 రోజుల ముందు నిర్దేశిత లక్ష్యాన్ని సాధించడంతో పాటు 102 శాతం ఉత్పత్తి, 2020-21 ఆర్థిక సంవత్సరంలో కరోనా కారణంగా 88 శాతం ఉత్పత్తి, 2019-20 ఆర్థిక సంవత్సరంలో 40 రోజుల ముందు నిర్దేశిత లక్ష్యాన్ని సాధించడంతో పాటు 114 శాతం ఉత్పత్తి, 2018-19 ఆర్థిక సంవత్సరంలో 44 రోజుల ముందు నిర్దేశిత లక్ష్యాన్ని సాధించడంతో పాటు 111 శాతం ఉత్పత్తితో దూసుకు పోతుంది.

**-శ్రీరాంపూర్ ఏరియా ప్రత్యేకం**

సింగరేణిలో శ్రీరాంపూర్ ఏరియాకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో అత్యధిక భూగర్భ గనులు, ఎక్కువ మంది కార్మికులు ఉండడంతో శ్రీరాంపూర్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. భూగర్భ గనులు అత్యధికంగా ఉన్నప్పటికి ఉత్పత్తి సాధనలో అన్ని ఏరియాలకు పోటీగా ముందుకు సాగడం శ్రీరాంపూర్ ఏరియా ప్రత్యేకత.

**-కలిసి కట్టుగా లక్ష్య సాధనకు కృషి**

**-జియం బి.సంజీవ రెడ్డి**



ఏరియాలోని ఉద్యోగులంతా కలిసికట్టుగా ముందుకు సాగడంతో నిర్దేశిత ఉత్పత్తి సాధ్యమవుతుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా అధికంగా భూగర్భ గనులు, కార్మికులు ఉన్నప్పటికి ఎటువంటి సమస్యలు లేకుండా ఉత్పత్తి సాధిస్తున్నమంటే కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకుల సహకారం ఎంతో ఉందన్నారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే సింగరేణి స్ఫూర్తితో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

**ముందస్తు ప్రణాళికతోనే ఉత్పత్తి లక్ష్యాలను సాధించాం**

**-ఆర్కే-6 గని మేనేజర్ ఈ.తిరుపతి**



గనిలో కార్మికులందరూ ఐక్యమత్యంగా ఉంటూ లక్ష్య సాధనలో ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు పోవడంతోనే నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తున్నామని అన్నారు. సింగరేణిలోని భూగర్భ గనుల్లో వార్షిక లక్ష్యాన్ని సాధించిన మొదటి గనిగా నిలవడం ఆనందంగా ఉందని గని మేనేజర్ తిరుపతి తెలిపారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, వారికి అందుబాటులో ఉంటూ, వారిలో ఒకరిగా ఉండడం వల్లనే రక్షణతో కూడిన ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు.

# ఈనెల 29న పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక

నస్పూర్, ప్రభాతవార్త:




నస్పూర్ పట్టణంలోని సింగరేణి గార్డెన్స్‌లో ఈ నెల 29న పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు సింగరేణి పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చిలువేరు సదానందం తెలిపారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమంలో వధూవరులతో పాటు తల్లిదండ్రులకు మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి, పద్మశాలి సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, నాయకులు మునుకుంట్ల రాజేశం, బొద్దున సత్యనారాయణ, కుందారపు రాములు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 20 వేలు ఆర్థిక సహాయం

నడిగూడెం, జనవరి 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు జారీ చేయగా ప్రిలిమ్స్, ఫిజికల్ టెస్ట్‌లో అర్హత సాధించి మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఉద్యోగులు శుక్రవారం రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున నలుగురు అభ్యర్థులకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ కోఆర్డినేటర్ పాతకొట్ల ప్రకాష్, మరియమ్మ, ప్రమీల, నాగరాజు, కోటి, అక్షపతి పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అవతరణ దినోత్సవం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అవతరణ దినోత్సవం సందర్భంగా ఆర్కె-1ఏ గని పైన టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ బండారి భిక్షపతి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి జెండాను ఆవిష్కరించారు. జీఎం కమిటీ సభ్యులు సత్యనారాయణ, ఏరియా నాయకులు రవీందర్, పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ చేతుల మీదుగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భవించి, సింగరేణి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ జయశంకర్ బాటలోనే నడుస్తూ వారి ఆశయాలను కొనసాగిస్తామని, జై టీబీజీకేఎస్ జైజై టీబీజీకేఎస్ అంటూ కార్మికులు నినాదాలు చేసారు. ఆనందోత్సవాలతో కార్మికుల సమక్షంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు చేగొండ రాజయ్య, ఆదెపు రాజయ్య, చీఫ్ ఆర్గనేజేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌ను తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ సామ్రాట్

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన 108 అంబులెన్స్ వాహనాన్ని శుక్రవారం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్, ఈఎంఈ కొండల్ రావు, ఎఫ్‌సీ జనార్ధన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల పనితీరును, సంబంధిత రికార్డులను పరిశీలించి సిబ్బందికి వారు పలు సూచనలు, సలహాలు చేశారు. రోడ్డు యాక్సిడెంట్లు, గర్భిణులు, పాము కాటు వంటి ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోను 108 అంబులెన్స్ ను మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. వీరి వెంట ఈఎంటీ జనార్ధన్, తిరుపతి, పైలెట్స్ గోపి, సత్యం తదితరులు ఉన్నారు.

మంచిర్యాల వార్త

# నిర్లమత్తులో మిషన్ భగీరథ అధికారులు

**-నిర్లక్ష్యంగా రోడ్డు విస్తరణ పనులు**

నస్పూర్, ప్రభాతవార్త:



నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో సిసిసి కార్నర్ వద్ద రోడ్డు వెడల్పు కోసం తవ్వి పైపులైన్ పగిలి నీరు వృథాగా పోతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు వెడల్పు పనులు కూడా నిర్లక్ష్యంగా చేస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. రోడ్డు వెడల్పుకై రోడ్డు పక్కన తవ్వి అది పూర్తవ్వకుండానే రోడ్డు మధ్యలో పనులు చేస్తున్నారని, ప్రయాణంలో ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో నీరు రోడ్డుపై వృథాగా పోతుందని, వారం రోజులు గడుస్తున్నా సిసిసి కార్నర్ వద్ద మరమత్తులు చేయడం లేదని పలువురు తెలిపారు. ఎన్‌హెచ్ హైవేపై ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని, పనులు అస్తవ్యస్తంగా చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

**- నీరు పోకుండా చేస్తాం**

**-వినయ్ (ఎఈ, మిషన్ భగీరథ)**

నీరు పోకుండా వృథాగా రెండు రోజుల్లో మరమత్తులు చేస్తాం.

**రోడ్డు పనులను అడ్డుకుంటున్న ఫారెస్టు అధికారులు**

**-అన్నయ్య (డిఈ, నేషనల్ హైవే)**

శ్రీరాంపూర్ బస్టాండ్ నుండి రోడ్డు పక్కన మట్టిపోయడానికి ఫారెస్టు వాళ్ళు అభ్యంతరం చెప్పడంతో రోడ్డు పనులు ఆగిపోయాయి. త్వరలో పూర్తి చేస్తాం.

## కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

**-ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బాజీ సైదా**

నస్పూర్, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా నస్పూర్ పట్టణంలోని రాయల్ థియేటర్ చౌరస్తా నుండి ఎస్సార్పి-3గని వరకు ఉన్న రహదారిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బాజీ సైదా శుక్రవారం సింగరేణి యాజమాన్యాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిత్యం వందల సంఖ్యలో కార్మికులు ఈ రహదారి గుండా ప్రయాణం చేసి విధులకు హాజరవుతుంటారని, ఇదే మార్గంలో ఇసుక సింగరేణి ఇసుక బంకర్ ఉండటం వలన రహదారిపై ఇసుక పేరుకుపోయి రాత్రి సమయాల్లో వీధి దీపాలు లేని కారణంగా కార్మికులు ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. సిఎస్ఆర్, డిఎంఎఫ్‌టి నిధుల పేరుతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న సింగరేణి యాజమాన్యం, కార్మికుల రక్షణ, క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తక్షణమే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి నాయకులు కోరారు.

# సమీకృత వ్యవసాయంపై అవగాహన

నడిగూడెం, జనవరి 27 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం గ్రామంలో సమీకృత వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న లక్ష్మీప్రియ ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం కట్టంగూరు మండలం అయిటిపాముల గ్రామానికి చెందిన 40 మంది మహిళలు సందర్శించారు. గ్రామానికి చెందిన వాసిరెడ్ల శేషుకుమార్ పుట్టగొడుగుల పెంపకం, వానపాముల ఎరువుల తయారీ, సహజ సిద్ధ వ్యవసాయంలో భాగంగా ఘన జీవామృతం, పలు రకాల ద్రావణాలు, సహజ సిద్ధ ఎరువులు తయారు చేస్తుండగా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# కంటి వెలుగుతోనే కంటి సమస్యలు దూరం

**- జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకున్నప్పుడే కంటి సమస్యలు దూరమవుతాయని జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అన్నారు. శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ లోకేశ్వరం మండలం వాదేగామ్, జోహర్‌పూర్, కుంటాల మండలం హనుమాన్ నగర్ తాండాలలో కంటి వెలుగు శిభిరాలను సందర్శించి, కంటి పరీక్షలు ఎలా చేస్తున్నారో దగ్గరుండి పరిశీలించారు. పరిసరాలు, పరిసర ప్రాంతాలలో దుమ్మూ దూళీ ఉండకుండా జాగ్రతలు తీసుకోవాలని, శిభిరాలలో ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే తెలియ జేయాలన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, ప్రత్యేక అధికారులు,



ఏఎన్ఎం, ఆశా, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

**- సక్ష్యమ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు**

**- ఘనంగా సక్ష్యమ్ దివ్యాంగుల సేవాకేంద్రం ప్రారంభం**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

దివ్యాంగులు ఐక్యంగా ఉండి, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని సక్ష్యమ్(సమదృష్టి క్షమత వికాస్ ఏవం అనుసంధాన్ మండల్) నిర్మల్ జిల్లా అధ్యక్షులు, ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం రోజు నిర్మల్‌జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రియ దర్శినినగర్‌లో దివ్యాంగుల కేంద్రాన్ని జిల్లా దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ జిల్లా అధికారిని విజయలక్ష్మి చేతులమీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



దివ్యాంగులకు ఆత్మవిశ్వాసమే ఆయుధమని, దివ్యాంగులెవరు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అన్నిరంగాల్లో ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు మాట్లాడుతూ దివ్యాంగులు ఐక్యంగా ఉంటూ ముందుకు వెళ్లాలని, ఒకే ఎజెండాగా హక్కుల సాధనకై కృషిచేయాలని పేర్కొన్నారు. సక్ష్యమ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దివ్యాంగుల సేవా కేంద్రం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి ప్రదాయకమని పేర్కొన్నారు. దివ్యాంగుల అధికారిణి విజయ లక్ష్మికి సభ్యులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సక్ష్మమ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కృష్ణంరాజు, జిల్లా సంఘ్ చాలక్, నూకల విజయ్‌కుమార్, సంఘ సభ్యులు పంచగుడి మహేష్, కత్రోజి అశోక్, నరేష్, శ్రీవాణి, సగ్గంరాజు, శ్రీరాంమూర్తి, దివ్యాంగ సంఘ నాయకులు సట్టి సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

## బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా జడ్పీ చైర్‌పర్సన్

*ముధోల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ సరస్వతి అమ్మవారిని శుక్రవారం రోజు నిర్మల్ జడ్పీ చైర్‌పర్సన్ కొరిపెల్లి విజయలక్ష్మి దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జడ్పీ చైర్‌పర్సన్ విజ యలక్ష్మికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలుకుతూ ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సరస్వతి అమ్మవారి ఆలయ విశిష్టతను జడ్పీ చైర్‌పర్సన్‌కు వివరించారు. ఆమెవెంట స్థానిక సర్పంచ్ దయాల లక్ష్మణ్‌రావు, ఈవో విజయరామారావు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఈనెల 29న నగర మహా సాంఘీక్

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*




నిర్మల్ జిల్లా కేంద్రంలోని దేవరకోట శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆల యంలో ఈనెల 29న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నగర మహా సాంఘీక్ నిర్వహిస్తున్నట్లు నగర సంఘచాలక్ డాక్టర్ ప్రమోద్ చంద్రారెడ్డి తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రాంత కార్యవాహ(తెలంగాణ ప్రధాన కార్యదర్శి) కాచం రమేష్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఉదయం 6.30 గంలకు నిర్వహించే కార్యక్రమానికి స్వయం సేవకులు హాజరుకావాలని కోరారు.

## రబీంద్రలో పరీక్షాపే చర్చ కార్యక్రమం వీక్షించిన విద్యార్థులు

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్‌లోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ లైవ్‌లో నిర్వహించిన పరీక్షాపే చర్చ కార్యక్రమాన్ని సుమారు 250 మంది విద్యార్థులు ఎల్ఈడీ టీవీల ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా పలు విద్యాలయాలకు చెందిన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలను అందిం చారు. విద్యార్థులు స్మార్ట్ హార్డ్ వర్క్ చేయాలని, భయాన్ని వీడాలని, ఒత్తిడికి లోనుకాకూడదని అన్నారు. భయాన్ని వదిలిపెట్టాలని, కాపీ కొట్టఆనికి ఇష్టపడవద్దని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. సాధ్యమైనంత వరకు మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని అన్నారు. సాధ్యమైనంత వరకు మొబైల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని అన్నారు. దేశ భాషలపట్ల మక్కువ పెంచుకోవాలని, కృషిధైర్యం, పట్టుదలతో కష్టపడి, ఉన్నత లక్ష్యాన్ని చేరుకుని, అమ్మానాన్నల ఆశయాలను నిలబెట్టాలని ప్రధానమంత్రి అన్నారు. కోట్లమదికి ప్రధాని అయి ఉండి విద్యార్థులే రేపటి భారత పౌరులు అన్న ఉద్దేశంతో, వారిని ఉత్తమంగా తీర్చిదిద్దడానికి ప్రధానమంత్రి చేపట్టిన పరీక్షాపే చర్చ కార్యక్రమం అపూర్వమైందని పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్ అన్నారు. విద్యార్థులు పరీక్షల్లో ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముధోల్ మండల బీజేపీ నాయకుడు పోతన్న, ముధోల్ నియోజకవర్గ కోకన్వీనర్ సుమన్, ముఖ్య అతిథులుగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గర్భకోశ పశు వైద్య శిబిరం

*మునగాల, జనవరి 27 ప్రభాతవార్త*

మండలంలోని ముకుందాపురం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత గర్భకోశ పశు వైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి భాస్కర్ తెలిపారు. ఈ శిబిరంలో 103 పశువులకు చికిత్సలు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాముల పశు వైద్యాధికారి హరిత, నడిగూడెం పశు వైద్యాధికారి అఖిల, గ్రామ సర్పంచ్ పందిరి కళావతి నాగిరెడ్డి, ఉపసర్పంచ్ నాగేశ్వరరావు, ఎంపిటిసి ఇందిర, పందిరి నాగిరెడ్డి, నూకమళ్ల రామకృష్ణ, గోపాలమిత్ర కిన్నెర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## ముదిరాజ్ జేఏసీ ఆధ్వర్యంలో ఇంధిరాపార్కు వద్ద నిరాహారదీక్షలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



ముదిరాజుల హక్కుల సాధన కోసం ముదిరాజ్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద సామూహిక నిరాహార దీక్షలను ముదిరాజ్ కుల సంఘాల నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్‌లకు సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి కాలయపాన చేస్తున్నారని మండిపడ్డారు. ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. ముదిరాజ్‌లను బిసి డి నుంచి బిసి ఎలోకి మార్చుతామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. తాము ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని, తమ హక్కులు సాధించుకునేంత వరకు ఉద్యమం కొనసాగుతుదందని హెచ్చరించారు. 2014 తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముదిరాజ్‌ల బ్రతుకులు మారుతాయనుకున్నామని ఎంతో ఆశపడ్డామని ఆయన అన్నారు. ఉద్యమ సమయంలో ముదిరాజులు ముందుండి పోరాడారని, కాని నేడు ముదిరాజ్‌లను తెలంగాణ ప్రభుత్వం విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. ముదిరాజ్‌లకు న్యాయం చేయాలని ఆనాడు సుప్రీంకోర్టు చెప్పినా కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 నుంచి 2023 సంవత్సరం వరకు కూడా తమ హక్కులను పెండింగ్ పెట్టిందని మండిపడ్డారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఇచ్చినా కూడా తెలంగాణ ప్రభుత్వం ముదిరాజ్‌లను పట్టించుకోలేకపోవడం శోచనీయమని అన్నారు. 2014 తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముదిరాజ్‌ల బ్రతుకులు మారుతాయని సీఎం కేసీఆర్ చెప్పారని, కాని నేటికి ముదిరాజ్‌ల బ్రతుకులు మారవడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముదిరాజ్‌లే ముందుండి పోరాడారని అన్నారు. ముదిరాజ్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోలనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి ముదిరాజ్‌లు హాజరయ్యారు.

## పంటలకు విద్యుత్ సరఫరా చేయాలని రైతులు ధర్నా

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

గత మూడు, నాలుగు రోజుల నుంచి తలమడుగు మండల కేంద్రంలో వ్యవసాయ పొలాల్లో విద్యుత్ సరఫరా రాకపోవడంతో రైతులు శుక్రవారం విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ కరెంట్‌పై ఆధారపడి రబీలో వేసుకున్న శనగ, జొన్న, ఇతర పంటలు సరైన టైంలో కరెంటు లేక నీళ్ల అందించక పోవడంతో మొలక దశలోనే నాశనమవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి 24గంటల విద్యుత్ కరెంట్‌ను అందించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేపట్టడంతో స్థానిక పోలీసులు జోక్యం తీసుకొని ఆందోళనను విరమింపజేశారు. అనంతరం విద్యుత్ సదుపాయం కల్పించాలని ఏఈ సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతులు పద్మాకర్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, ప్రశాంత్, స్వామి, గంగన్న, శ్రీనురెడ్డి, నారాయణ పాల్గొన్నారు.



# అన్ని వర్గాల అభివృద్ధిదే ప్రభుత్వం లక్ష్యం

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్





**ధర్మపురి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో భారాసా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వికలాంగులకు బ్యాటరీ ద్వారా నడిచే సైకిళ్లను 40 మందికి పంపిణీ చేశారు. సుమారు వీటి విలువ 16 లక్షలు ఉండగా, మరో ముగ్గురికి స్కూటీలను పంపిణీ చేశారు. అలాగే ఆర్థిక పునరావాస పథకం కింద 24 మంది లబ్ధిదారులకు గాను రూ.18.20 లక్షల యూనిట్లను పంపిణీ చేశారు. వాటిలో 50 వేల చొప్పున పది మందికి, ఒక లక్ష విలువ గల యూనిట్లు పది, రెండు లక్షల విలువ గల యూనిట్లు నలుగురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం గత ప్రభుత్వాలు చేయని విధంగా భారాసా ప్రభుత్వం చేస్తుందని, వికలాంగులకు గతంలో 200 రూపాయల పెన్షన్ మాత్రమే ఉండేదని రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి 3,016 రూపాయల పెన్షన్ అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికోసం కళ్యాణలక్ష్మి, రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుభీమా, ఇతర సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ అన్ని వర్గాల వారికి అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పథకాలతో రైతులకు, సామాన్య ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. అనంతరం ధర్మపురిలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపిపి చిట్టిబాబు, జడ్పిటిసి సభ్యురాలు అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఏఎంసి చైర్మన్ రాజేష్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, టిఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీడియా కృషి

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి, ప్రభాతవార్త :** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సమన్వయంగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం మీడియా పరోక్షంగా ఎంతో కృషిచేస్తుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కరీంనగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో ధర్మపురి నియోజకవర్గానికి చెందిన వార్తా విలేకరులతో కలిసి శనివారం మంత్రి వార్త పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ వార్తా దినపత్రిక ఎన్నో దీర్ఘకాలికంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తూ విజయవంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. పత్రికలు పారదర్శకంగా పనిచేసినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

# సమిష్టిగా పనిచేసి చక్కని ఫలితాలను అందిద్దాం

మొదటి పేజీ తరువాయి...

- జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్

ఇందులో భాగంగా జిల్లా కార్యాలయంలోని ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంతో పాటు హోంగార్డ్స్, యం.టి., కమాండ్ కంట్రోల్, బాంబ్ డిస్పోజల్ విభాగం, ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్, కంట్రోల్ రూం, డాగ్ స్క్వాడ్, ఆర్ఐ, కన్స్యూమర్ స్టోర్స్, అదనపు డిసిపిలు, ఇతర పోలీసు అధికారుల కార్యాలయాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది మరియు వారు నిర్వర్తిస్తున్న విధులను జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం సిబ్బందితో ఎస్పీ ముచ్చటిస్తూ సిబ్బందికి ఏదైనా సమస్యతో ఉంటే ఎప్పుడైనా తనను కలుసుకోవచ్చని లేదా సంక్షిప్త మెసేజ్ ద్వారా కూడా తమ సమస్యను తెలియజేసుకోవచ్చని, ముఖ్యంగా సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, అదేవిధంగా సిబ్బంది సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తానని, ముఖ్యంగా సిబ్బందికి



విశ్రాంతి కల్పించడంతో పాటు వారు తెలియజేసే సమస్యలపై స్పందిస్తానని, రానున్న రోజుల్లో మీరందరినీ కలిసి ప్రత్యేకంగా సమావేశమవుతానని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐలు కుమారస్వామి, రజనీకాంత్, యాదగిరి, ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## సీనియారిటీ జాబితాలో అభ్యంతరాలను ఫిబ్రవరి 2లోగా తెలియజేయాలి

- జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి - ఈ నెల 27 నుంచి స్పెషల్ మెడికల్ బోర్డు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రధానోపాధ్యాయులు గ్రేడ్ 2, ఇతర క్యాటగిరిలకు చెందిన తాత్కలిక సీనియారిటీ జాబితాను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్, జిల్లా వెబ్‌సైట్, జిల్లా విద్యా శాఖ అధికారి వెబ్‌సైట్‌లో ఉంచడం జరిగిందని, సీనియారిటీ జాబితాలో తేడాలు, అభ్యంతరాలు ఉన్నట్లయితే ఆ విషయాన్ని ఫిబ్రవరి 2లోగా తెలియజేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ కేటగిరిలో ప్రమోషన్స్, ట్రాన్స్‌ఫర్స్ కోసం దరఖాస్తు చేసుకోదలచినట్లయితే, వారికి స్పెషల్ మెడికల్ బోర్డు పెద్దపల్లిలో ఈ నెల 27 నుంచి 30 వరకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని అందరూ ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని, సరైన ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన ఎస్పీ అఖిల్ మహజన్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన ఎస్పీ అఖిల్ మహజన్ శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి చేరుకున్న ఎస్పీకి ఆలయ పర్యవేక్షకులు పూలమాల వేసి ఆహ్వానించారు. అర్చకుల వేదమంత్రాలతో ఆలయ ప్రదక్షిణ చేయించిన అనంతరం కోడెమొక్కు చెల్లించుకున్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి లడ్డూ ప్రసాదం అందజేశారు.

## రాహుల్ హెగ్దేకు ఘన వీడ్కోలు పలికిన జిల్లా పోలీసు అధికారులు

- ప్రజాశాంతి, శాంతిభద్రతల పరిరక్షణకై క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసిన అందరికీ అభినందనలు తెలిపిన ఎస్పీ రాహుల్ హెగ్దే



**తంగళపల్లి, ప్రభాతవార్త :** పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో బదిలీపై వెళ్తున్న ఎస్పీ రాహుల్ హెగ్దేకు నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు అధికారులు ఫేర్‌వెల్ పరేడ్ ఏర్పాటు చేసి పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రాహుల్ హెగ్దే మాట్లాడుతూ ప్రజాశాంతికోసం రాజీపడకుండా తనతో పాటు తన ఆదేశాల ప్రకారం క్రమశిక్షణతో, అంకితభావంతో సమిష్టిగా కృషిచేసినందుకు పేరుపేరునా హోంగార్డు ఆఫీసర్స్ నుండి ఉన్నత అధికారుల వరకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 5 సంవత్సరాల పాటు జిల్లాలో పనిచేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీపై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీసు అధికారులు సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ప్రజలు ప్రశాంతమైన జీవనంలో ఉండేందుకు చట్ట పరిధిలో తనవంతు పూర్తిస్థాయిలో బాధ్యత నిర్వహించానని అన్నారు. జిల్లా ప్రజలకు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులకు మీడియా మిత్రులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యం

- రామగుండం నూతన సిపి రెమ రాజేశ్వరీ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమీషనరేట్ పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్టపరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రెమ రాజేశ్వరీ అన్నారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఆమె విలేకరులతో మాట్లాడారు. ముందుగా సాయుధ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. రామగుండం కమీషనరేట్‌కు చెందిన పోలీసులు అధికారులు పోలీస్ కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందించిన అభినందనలు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ న్యాయాన్ని, ధర్మాన్ని లోబడి చట్టబద్ధంగా సామాన్య ప్రజలకు నాతోపాటు మా అధికారుల చేత కూడా సేవలందించడంలో కృషి చేస్తానని అన్నారు. ఎవరైనా శాంతి భద్రలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పోలీస్ కమీషనర్‌ను కలిసిన వారిలో ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, సిపి సిపి శ్రవణ్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, సభ్యు లు, ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.